


GET THE LATEST UPDATES AND NEWS DIRECTLY THROUGH THE WHATSAPP

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL

GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 143 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 ఆదివారం 16 ఆగస్టు 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్



1959 - 2024

దివంగత షఫీఉల్లా ఖాన్

మాజీ మేనేజింగ్ ఎడిటర్

## దీపావళి నుంచి

# జిఎస్టీ సవరణలు అమలు



న్యూఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు

- మిషన్ సుదర్శన్ చక్రను ప్రకటన
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌ను దెబ్బతీసాం
- యువతకు పిఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన
- ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి..ప్రసంగించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఆగస్ట్15(సమయజ్యోతి):**

రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని..ఇటీవలి ఆపరేషన్ సిందూర్, జిఎస్టీ, యువత కోసం కొత్త పథకం వంటి అనేక విషయాలను ప్రస్తావించారు. ఇది 140 కోట్ల మంది సంకల్ప పండగ అని, 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. దేశ 79వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ... శుక్రవారం ప్రధాని మోడి



## తెలంగాణలో ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు

రాజ్‌భవన్‌లో జెండా ఎగరేసిన గవర్నర్

**హైదరాబాద్,ఆగస్ట్15(సమయజ్యోతి):**

తెలంగాణ వ్యాప్తంగా 79వ స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకా విష్కరణ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, పథకాలను గురించి వివరించారు. హైదరాబాద్‌లో జీహెచ్ ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు జెండా ఎగురవేశారు. వివిధ జిల్లా కార్యాలయాల ఎదుట ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పతాకావిష్కరణ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల ప్రాంగణాలు మువ్వన్నెల జెండాలతో మెరిసి పోయాయి. జిల్లా కేంద్రాల్లో మంత్రులు జెండా ఎగురేసి ప్రభుత్వ ప్రాధాన్యాలను వివరించారు. హైకోర్టులో చీఫ్ జస్టిస్ జెండా ఎగురేశారు.

## కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో

# 60కి చేరిన మృతులు

### మరో వందమందికి తీవ్ర గాయాలు

### కొనసాగుతున్న సహాయక చర్యలు

**శ్రీనగర్,ఆగస్ట్15(సమయజ్యోతి):**

జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుంది. గురువారం అమాంతంగా వరద ఉధృతి రావడంతో ప్రజలు కొట్టుకు పోయారు. ఈ ఘటనలో మరో 100 మందికి గాయాలైనట్లు- సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు- చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు- భావిస్తున్నారు.

## పెట్టుబడుల కోసం తిరుగుతూ..సొంతవారిని

# వదులుకుంటామా


- పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు
- హైదరాబాద్ అభివృద్ధిలో ఎందరిదో పాత్ర

### క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్



**హైదరాబాద్,ఆగస్ట్15(సమయజ్యోతి):**

ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. మూడు రోజుల పాటు- ఈ ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. శతాబ్దాలుగా సాగిన హైదరాబాద్ అభివృద్ధిలో ఎంతో మంది పాత్ర ఉందన్నారు. పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకపోవడంతో అభివృద్ధి కొనసాగిందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిని పణంగా పెట్టే ఎలాంటి నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకోదు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత నాది. దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తున్నాం. స్వదేశీ పెట్టుబడుల విషయంలో కొందరు అపోహలు సృష్టిస్తున్నారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన మేము.. ఈ దేశ వాసులను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలని అన్నారు.



## ఉక్రెయిన్ యుద్ధం ఆపితేనే

# రష్యాతో వాణిజ్యం

### పుతిన్‌తో భేటీకి ముందు ట్రంప్ కీలక వ్యాఖ్యలు

**వాషింగ్టన్,ఆగస్ట్15(సమయజ్యోతి):**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అలాస్కా వేదికగా భేటీ-కానున్నారు. సమావేశం కోసం ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో బయల్దేరే ముందు మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపే వరకు రష్యాతో వ్యాపారాలు చేయబోమని స్పష్టం చేశారు.

## శూన్యం నుంచి సునామిని సృష్టించిన కేసీఆర్

ఉద్యమ నిర్మాణం ఆశామాషీ వ్యవహారం కాదు

ప్రజా యోధుడు

పుస్తకావిష్కరణలో కెటిఆర్

**హైదరాబాద్,ఆగస్ట్15(సమయజ్యోతి):**

శూన్యం నుంచి సునామిని సృష్టించిన నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను భారత పార్లమెంట్‌కు చేరేలా ఉద్యమ నిర్మాణాన్ని చేయడం ఆశామాషీ వ్యవహారం కాదు. 'తల్లికి జన్మనిచ్చిన తనయుడు ఇతడు' అని గోరటి వెంకన్న కేసీఆర్‌ను ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు అని కేటీఆర్ అన్నారు. మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆవిష్కరించి మాట్లాడారు.



## హామీల అమలుతో పాటు

# సంక్షేమం

### ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల రూపాయలసాయం

### అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ

### సిద్దిపేటలో జెండా ఆవిష్కరన సభలో పొన్నం

**సిద్దిపేట,ఆగస్ట్15(సమయజ్యోతి):**



ఇచ్చిన హామీలను అమలుచేయడంతో పాటు, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం మంత్రి పొన్నం స్వీకరించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలకు 79వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.



## దొంగ ఓట్లపై రాహుల్ రాజీలేని పోరాటం

గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో

మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,ఆగస్ట్15(సమయజ్యోతి):**

దొంగ ఓట్లపై రాహుల్ గాంధీ అలుపెరగని పోరాటం చేస్తున్నారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ- అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సింగిల్ బెడ్ రూం ఉన్న ఇంట్లో 45 మంది ఓటర్లా? అని విస్మయం వ్యక్తం చేశారు. ఓట్ల దొంగతనం జరిగిందని తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించారని ఆయన తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం గాంధీ భవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మొదటిపేజీ తరువాయి

# జీఎస్టీ సవరణలు అమలు



. దీనికిముందుగా త్రివిధ దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరించారు. రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ప్రధానమంత్రి మాట్లాడుతూ .... ఇది సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం అని అన్నారు. కోట్ల మంది త్యాగాలతో మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని, రాజ్యాంగ నిర్మాతల సేవలు మరువలేనివి అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీరజవాన్లకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మన సైనికులు ఊహకందనంత దారుణంగా శత్రువులను దెబ్బతీశారని ప్రశంసించారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం అని మోడీ అన్నారు. సుదర్శన చక్రం గురించి వివరిస్తూ..ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు. సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, పలు కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉండనున్నాయి. దీనిలో ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేటు- కంపెనీల భాగస్వామ్యం ఉండనుంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లేలా ఇది ఉండనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్, హైబ్రీడ్ యుద్ధ తంత్రాలు, వెన్నుపోటు- వ్యూహాల అమలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని ప్రకటన రావడం గమనార్హం. దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు- ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద అమలుచేయనున్నామని చెప్పారు. ప్రైవేటు- కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరఫున నెలకు రూ.15వేలు అందించనున్నట్లు- చెప్పారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్న భారత్.. నేడు స్వయంసమృద్ధి దిశగా నడుస్తోంది. తిండిగింజల కోసం ఇబ్బందిపడిన దేశం.. నేడు ప్రపంచానికి ఎగుమతి చేస్తోంది. ప్రతి రంగంలోనూ స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదని ప్రధాని స్పష్టం చేశారు.స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. ఇవాళ ప్రపంచం భారత్‌ను విస్మరించలేదు. టెక్నాలజీ కోసమో, సాయం కోసమో భారత్ ప్రపంచాన్ని అర్థించట్లేదు. సెమీ కండక్టర్లు సహా అనేక విషయాల్లో సొంత కాళ్లపై నిలబడుతోంది. 50-60 ఏళ్ల క్రితమే వీటి తయారీ ఆలోచన ఉంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తనున్నాయని మోదీ వివరించారు. అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నాం. దీపావళి కానుకగా జీఎస్టీలో మార్పులు తెస్తామని అన్నారు. ' భారత యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక తెస్తామని మోదీ తెలిపారు. దీనికి ప్రధానమంత్రి వికసిత్ భారత్ యోజన అని పేరు పెట్టినట్లు- వెల్లడించారు. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు చేర్పులు చేస్తున్నామన్నారు. ఇందులో కొత్తతరం సంస్కరణలు దీపావళి లోపు వస్తాయని, వీటిని సామాన్యులకు దీపావళి కానుకగా ఇస్తామని మోదీ అన్నారు.

## కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో 60కి చేరిన మృతులు

మొదటిపేజీ తరువాయి

జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటనం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టు-కుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. అయితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కిశ్త్‌వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు- దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైంది. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు- అధికారులు వెల్లడించారు.

మొదటిపేజీ తరువాయి

## హామీల అమలుతో పాటు సంక్షేమం

ఇది నిరంతర పక్రియ అని కొత్త కుటుంబ సభ్యులు పేర్ల మార్పులు చేర్పులు కూడా చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు చొప్పున 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరుతుందన్నారు. ఆర్టీసిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని, ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని ప్రకంటించారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించామని, రైతు రుణమాఫీ పూర్తి చేశామని, రాజీవ్ ఆరోగ్యశ్రీని 5 నుంచి 10 లక్షాలకు పెంచుకున్నామని, అదనపు చికిత్సలు యాడ్ చేశామని, ధనవంతులకి పరిమితమైన సన్న బియ్యం ప్రతి ఒక్కరికి 6 కిలోల చెప్పిన దేశంలో తెలంగాణ మాత్రమే అందిస్తుందని కొనియాడారు. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, సన్నవడ్లకు 500 బోనస్ మద్దతు ధర కల్పిస్తున్నామని, ఈ నెలలో ఇదే జిల్లాలో ఉన్న నర్మేట వద్ద ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించుకుంటు-న్నామని, రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందాలని పొన్నం సూచించారు. చెరువుల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారన్నారు. సోలార్ బస్సులు, ఇందిరా క్యాంటీన్ లకు యజమానులుగా మహిళలు ఉండేలా ఆర్థిక వృద్ధి చెందేలా సున్నా వడ్డీ రుణాలు అందిస్తున్నామని, వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటేలా కార్యక్రమాలు చేపడుతున్నామని, గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసే దిశగా పనులు వేగంగా కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. జిల్లాను రోడ్లు, మౌలిక వసతులు అన్ని రంగాల్లో అగ్రగామిగా ముందుంచుతామని, వైద్య శాఖ తరుపున పల్లె దవాఖానలు, బస్తీ దవాఖానలు ద్వారా చికిత్స అందిస్తున్నామని, హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ- ఇంజనీరింగ్ కాలేజీ నిన్ననే తరగతులు ప్రారంభం చేసుకున్నామని, ఎఐ ద్వారా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్య బోధన జరుగుతుందని పొన్నం వివరించారు. త్వరలో హుస్నాబాద్ కేంద్రంగా కబడ్డీ అకాడమీ తీసుకొస్తున్నామని, గురుకులాల్లో మెస్ చార్జీలు పెంచుకోవడంతో పాటు- నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, మహిళా, శిశు సంక్షేమ శాఖల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సఖి కేంద్రాలు, చేనేత, జౌళి కేంద్రాలు చేనేతలకు ప్రభుత్వం అండగా ఉంటూ చేనేత వస్త్రాలకు ప్రోత్సాహం అందిస్తున్నామని, పట్టణ పేదరిక నిర్మూలన ద్వారా సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మండట కేంద్రాలలో ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల ఈత, 5 లక్షల తాటి మొక్కలు పెంచేలా చర్యలు తీసుకుంటు-న్నామని, గ్రామాల్లో ఎవెన్యూ ఎ÷-లాంటేషన్ కు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు- చేయడంతో పాటు- ఎవరైనా మత్తు బానిస అవుతుంటే 1908 కి కాల్ చేయాలని పొన్నం సూచించారు. తెలంగాణ అన్ని రంగాల్లో ముందుండాలనే సంకల్పంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. తెలంగాణ భవిష్యత్ బాగుండాలంటే ప్రతి తెలంగాణ బిడ్డ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి, పోలీస్ కమిషనర్ అనురాధ, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## పెట్టుబడుల కోసం తిరుగుతూ..సొంతవారిని వదులుకుంటామా

నేను మధ్యతరగతి మనస్తత్వం ఉన్న వ్యక్తిగా ఆలోచిస్తాను. ప్రజల సంపద కొల్లగొట్టి విదేశాలకు తరలించి దాచుకునే ఆలోచన నాకు లేదు. గత ప్రభుత్వం అధిక వడ్డీ రేట్లకు భారీగా రుణాలు తెచ్చింది. మేం పాత రుణాలను తక్కువ వడ్డీ రేట్లకు రీషెడ్యూల్ చేయించాం. మెట్రో రైలు విస్తరణ కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాం. మహారాష్ట్రలో 40 విమానాశ్రయాలుంటే.. మనకు ఒక్కటే ఉంది. గత ప్రభుత్వం కొత్త విమానాశ్రయాల గురించి పట్టించుకోలేదు. మేం కేంద్రాన్ని ఎన్నోసార్లు సంప్రదించి రెండు విమానాశ్రయాలు సాధించాం. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్‌కు విమానాశ్రయాలు సాధిస్తాం. రీజినల్ రింగ్‌రోడ్డు, రీజినల్ రింగ్‌రోడ్డు రైలు రింగ్ కోసం కృషి చేస్తున్నామని రేవంత్ తెలిపారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన తాము.. ఈ దేశ, రాష్ట్ర సంస్థలను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలన్నారు. మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం అని, అపోహలు సృష్టించే వాళ్లతో ప్రయాణిస్తే ఇలాగే ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పెట్టు-బడులకు రక్షణ కల్పించడమే కాదు, లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత తనది అని సీఎం హామీ ఇచ్చారు. ప్రతీ వ్యక్తిని సంతోష పెట్టకపోవచ్చు. నేను మధ్యతరగతి ఆలోచన ఉన్న వాణ్ణి, ఉన్నంతలో సర్దుకుపోయే తత్వం నాది. నేను ఓపెన్ మైండ్తో ఉన్నా. నాకు 10 ఆప్షన్స్.. మీకు ఒకటే ఆప్షన్. వైఎస్ ఔటర్ వేసినప్పుడు కూడా ఆరోపణలు చేశారు, అపోహలు సృష్టించారు. ఎవరు ఏం ఆలోచన చేసినా దాని వెనక ఎవరో ఒకరు బెనిఫిట్ అవుతారు. ఫోర్త్ సిటీ- అంటే.. కొందరు ఫోర్ బ్రదర్స్ అంటున్నారు. మీరే కదా నా ఫోర్ బ్రదర్స్. మెట్రో విస్తరణ చేయకపోవడం వల్ల పదేళ్లు వెనక పడ్డం. డిల్లీ పోతున్నారు అని లెక్కలు వేస్తున్నారు. అనుమతులు ఇచ్చే వారు డిల్లీలోనే కదా ఉన్నది. సీఎంకి డిల్లీలో బంగ్లా ఎందుకు ఇచ్చారు. ఫార్మ్ హౌస్ లాగ వాడటానికి ఇవ్వలేదు' అని అన్నారు. కాళేశ్వరం కోసం 11.50కి వడ్డీకి అప్పులు తెచ్చారు. మనం తెస్తమా..?. కాళేశ్వరంపై తెచ్చిన అప్పులో 29 వేల కోట్ల అప్పు కట్టిన ఇప్పటి వరకు. డెట్ రిస్ట్రాక్షన్ ఇవ్వండి అని అడిగా. ప్రధాని మోదీతో మాట్లాడి 7.5 ఇంట్రెస్ట్ కి తగ్గించా. అది నా కమిట్‌మెంట్. జపాన్లో ఏ కంపెనీతో మాట్లాడినా పోర్ట్ కనెక్టివిటీ- అడుగుతున్నారు. 45 కిమీ మేర రింగ్ రోడ్డు ఉంది, 11 రేడియల్ రోడ్డులు ప్లాన్ చేస్తున్నాం. హైడ్రా ఎందుకు తెచ్చాం. చెరువులు మనమే మూసేస్తిమి. నీళ్ళు ఇంట్లకు రాకుంటే ఎటు- పోతాయి. యుద్ధం వచ్చినప్పుడు సైనికులే కాదు.. అక్కడక్కడ సామాన్యులు కూడా చనిపోతారు' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

మొదటిపేజీ తరువాయి

## ఉక్రెయిన్ యుద్ధం ఆపితేనే రష్యాతో వాణిజ్యం

సమావేశానికి పుతిన్ కొంతమంది రష్యా వ్యాపారులను వెంటతీసుకొస్తున్నట్లు- తెలిసింది. వాళ్లు అమెరికాతో వ్యాపారం చేయాలని భావిస్తున్నారు. ఇది చాలా మంచి విషయం. అయితే, ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముగింపు పలికిన తర్వాతే వ్యాపారాల గురించి చర్చలుంటాయి. చర్చలు సాఫీగా సాగనిస్తే తప్పకుండా పురోగతి ఉంటు-ంది. లేదంటే చర్చలు తొందరగా ముగుస్తాయి. మేమిద్దరం చాలాకాలంగా రాజకీయాల్లో ఉన్నాం. ప్రస్తుతం దేశాధ్యక్షులుగా కొనసాగుతున్నాం. ఈ చర్చల ద్వారా కచ్చితంగా మంచి ఫలితాలు ఉంటాయని భావిస్తున్నా అని ట్రంప్ అన్నారు. మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రస్తుతం మగడాన్‌లో స్థానిక ప్రభుత్వాధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మాస్కో నుంచి మగడాన్‌కి 8 గంటలు విమానంలో ప్రయాణించాల్సి ఉంటు-ంది. అక్కడి నుంచి అలాస్కాకు మరో నాలుగు గంటల సమయం పడుతుంది. -టైమ్ జోన్ వల్ల పుతిన్ రెండుసార్లు శుక్రవారంలోనే ఉండనున్నారు. ప్రస్తుతం మగడాన్‌లో శుక్రవారం సాయంత్రం 6 గంటలు అవుతుండగా.. అలాస్కాలో శుక్రవారం ఉదయం 7 గంటలు అవుతోంది. ట్రంప్-పుతిన్ భేటీ-పై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మరోసారి స్పందించారు. 'ఇది యుద్ధాన్ని ముగించాల్సిన సమయం. దీనికి అవసరమైన చర్యలను రష్యా చేపడుతుందని భావిస్తున్నాం. అమెరికా మంచి విషయం చెబుతుందని ఆశిస్తున్నాం'అని జెలెన్‌స్కీ సోషల్‌మీడియాలో పోస్టు పెట్టారు.

మొదటిపేజీ తరువాయి

## దొంగ ఓట్లపై రాహుల్ రాజీలేని పోరాటం

మొదటిపేజీ తరువాయి

అనంతరం ఆయన ప్రసంగిస్తూ బిజెపికి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను పథకం ప్రకారం తొలగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు కేంద్రానికి మొట్టికాయలు వేసిందన్నారు. మహారాష్ట్ర పార్లమెంటు- ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయిందో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. పేదలకు సన్న బియ్యం ఇవ్వడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని ఆయన అన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, దీంతో వారి కళ్ళలో కనిపిస్తున్న ఆనందం చూస్తే ఇందిరమ్మ పాలన గుర్తు వస్తున్నదని ఆయన తెలిపారు. కులగణన చేసి బిసి బిల్లు తీసుకుని రావడంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి బిసిల పట్ల ఉన్న చిత్తశుద్ధి స్పష్టమైందన్నారు. కాంగ్రెస్, గాంధీ కుటుంబం లేకపోతే దేశానికి స్వాతంత్యం÷-ర రావడం అంత తేలికైన పనేమి కాదన్నారు. బ్రిటిష్ పాలకుల అడుగులకు మడుగులు వత్తారని, స్వాతంత్యం÷-ర వద్దు అని అన్నారని ఆయన బిజెపి నాయకులనుద్దేశించి విమర్శించారు. స్వాతంత్య్ర సమరయోధులను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి నాయకుడు, మాజీ ఎంపి వి. హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## శూన్యం నుంచి సునామీని సృష్టించిన కేసీఆర్

2004లో భారతదేశానికి తిరిగి వచ్చి ఉద్యోగం చేస్తూనే 2006 వరకు జయశంకర్ సార్, విద్యాసాగర్ సార్, కేసీఆర్‌తో గడిపే అవకాశం దక్కింది. ఈ రెండు సంవత్సరాల కాలంలో చాలా అనుమానాలు, సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కలిగింది. పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు, చరిత్రలో జరిగిన అంశాలపై అవగాహన పెంచుకున్నాను. రాష్ట్రం సాధించిన తర్వాత ఎవరైనా ఏదైనా మాట్లాడవచ్చు, కేసీఆర్ ఏం చేశాడని కొట్టిపారేయవచ్చు. కానీ 25 ఏళ్ల కిందటి పరిస్థితి మాత్రం ఇలా లేదు. ఆ రోజు కేంద్రంలో వాజపేయి నేతృత్వంలో ఎన్డీఏ అధికారంలో ఉంది. ఎన్డీఏ కన్వీనర్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలంగాణ బద్ధ వ్యతిరేకి చంద్రబాబునాయుడు ఉన్నారు. మరోవైపు తెలంగాణ దుర్భర పరిస్థితికి కారణమైన వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఉంది. ఆ రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ చాలా బలంగా ఉండేవి. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం ఒక పార్టీ పెట్టి, రాజకీయ శక్తిగా ప్రజల ఓట్లను ఆయుధంగా చేసుకొని పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును పాస్ చేయించుకొని రాష్ట్రాన్ని సాధించుకుంటామని చెప్పడం దుస్సాహసం అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు, బీజేపీ వంటి జాతీయ పార్టీలు, తెలుగుదేశం, డీఎంకే వంటి ప్రాంతీయ పార్టీలు మాత్రమే ఇవాళ నిలదొక్కుకున్నాయి. కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు, ప్రపంచమంతా కుగ్రామంగా మారుతుంటే, సరిహద్దులు చెరిగిపోతుంటే ఇంకా ప్రాంతీయ తత్వాలు ఏమిటని విమర్శించారు. పదవి రాకపోతే తెలంగాణ నినాదాన్ని ఎత్తుకుంటారు, పదవి రాగానే ఆ జెండాను పక్కన పెడతారన్న అపనమ్మకం తెలంగాణ సమాజంలో బలంగా ఉండేది. అలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్, టీ-డీపీ, బీజేపీలను తట్టుకొని పార్టీ పెట్టి, రాజకీయ లక్ష్యాలను సాధించాలంటే ఎంత కష్టమో, గమ్యం తెలియని ప్రయాణం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోండి. 2001 నుంచి 2014 వరకు ఆయన పడ్డ కష్టం ముందు ఇప్పుడు మనం ఎదుర్కొంటు-న్న కష్టం ఏమాత్రం కాదు. ఎన్నో ప్రతికూల శక్తులు అడ్డంగా ఉన్నప్పుడు, దుర్మార్గమైన రాజకీయ వ్యవస్థ పార్టీని చిదిమివేయాలని చూస్తున్నప్పుడు, తెలంగాణను నడిపే సమర్థత ఉందా అని మనల్ని అవహేళన చేస్తున్నప్పుడు కేసీఆర్ ఒక్కరే తెలంగాణ కోసం నిలబడ్డారు. మన భాష, మన యాసను సినిమాల్లో జోకర్లకు, విలన్లకు మాత్రమే ఉపయోగించారు. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం కొట్లాడాలంటే తెగింపు కావాలి. కలిసి వచ్చే కాలానికి నడిచొచ్చిన కొడుకులా కేసీఆర్ తెలంగాణ కోసం ఉద్యమించారు. ఎన్నో ఎదురుదెబ్బలు తగిలినా ఏ రోజు నమ్మకాన్ని కోల్పోకుండా, ప్రజల మీదనే భారాన్ని ఉంచి, దేవుడి ఆశీర్వాదంతో తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ కొనసాగించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్తున్న తాను తిరిగి తెలంగాణ గడ్డ మీదనే కాలు పెడతానని చెప్పాలంటే దానికి ఎంతో గుండె ధైర్యం కావాలి. 'నేను ఎత్తిన జెండా దించితే రాళ్లతో కొట్టి చంపండి' అని 2001లో జరిగిన సింహగర్జనలో కేసీఆర్ ప్రజలకు చెప్పారు అని కేటీ-ఆర్ గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీ-లతో హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ- అమలు చేయని నేటి రాజకీయ నాయకుల మధ్య అలాంటి మాటను ఊహించలేం. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని చెప్పే గుండె ధైర్యం కేసీఆర్‌కు మాత్రమే ఉంది. తెలంగాణ వచ్చాక ఒక అకుంఠిత దీక్షతో రాష్ట్రాన్ని పునర్నిర్మించారు. పల్లెల్లో ఏమేమి ఉండాలో ఆలోచించిన ఒకే ఒక్క నాయకుడు భారతదేశంలో కేసీఆర్ అని గుర్తు చేశారు.

## రెండేళ్ల పాలనలో అప్పులు..పన్నులు

### రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు విమర్శలు

సిద్దిపేట,ఆగస్ట్15(సమయజ్యోతి): మాజీ సిఎం కెసిఆర్ ప్రజలపై పన్నుల భారం దించితే.. సిఎం రేవంత్ రెడ్డి పెంచుతున్నారని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. రెండేళ్ల రేవంత్ పాలనలో ప్రజలపై అప్పులు, పన్నుల భారం మోపారని అన్నారు. సిద్దిపేటలోని తన క్యాంప్ కార్యాలయం లో హరీశ్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజల పై పన్నుల భారం పై హరీష్ రావు మండిపడ్డారు. ప్రజలపై పన్నులు వేయడం లేదని శాసనసభలో చెబుతున్నారని, అసలే ఆర్థిక మాంద్యం.. వరసగా రెండో నెల డిప్లేషన్ లో ఉందని తెలియజేశారు. తెలంగాణలో వరసగా ఇది రెండో సారి అని విమర్శించారు. పాలనలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యిందని, రోజుకో పన్ను వేస్తూ ప్రజలకు షాక్ ఇస్తుందని మండిపడ్డారు. రెండు నెలల నుంచి ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్ లో రెండు వేల కోట్ల భారం పడిందని, గతంలో 100 సర్వీస్ టాక్స్ ను 200 లు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెహికిల్ సర్వీస్ టాక్స్ 400 నుంచి వన్ పర్సంటేజ్ కు పెంచారని, రోడ్ టాక్స్, మోటార్ సైకిల్ టాక్స్‌ను నాలుగైదు వేలకు పెంచారని అన్నారు. రెండు నెలల నుంచి పెనాల్టీల రూపంలో రెండు వేల కోట్ల భారం మోపారని ధ్వజమెత్తారు. గతంలో 7100 కోట్లు- టాక్స్ వసూలు అయితే.. ఈ ఏడాది 6900 కోట్లు- మాత్రమే వచ్చిందని చెప్పారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందని, బడ్జెట్ 8000 కోట్లు- అంచనా వేశారని, ఇదేలా సాధ్యం అని హరీశ్ రావు ప్రశ్నించారు. అసెంబ్లీ లో సుద్దపూస మాటలు మాట్లాడారని, వాస్తవంలో అన్ని పన్నుల పెంపు విధించారని చురకలంటించారు. పదేళ్ల బిఆర్ ఎస్ ప్రభుత్వంలో ట్రాన్స్పోర్ట్ లో టాక్స్ లు రద్దు చేశామని, పేదలకు సాయం చేశామని గుర్తు చేశారు. పేదలపై ఈ పన్నుల భారాన్ని ఈ ప్రభుత్వం తొలగించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ చర్యల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తాము పన్నులు తొలగిస్తే.. తమరు పన్నులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా మార్పు అని నిలదీశారు. ఆర్ అండ్ బి, పిఆర్ లో అన్యూటి మోడల్ లో రోడ్లు వేయాలని కుట్రలు చేస్తున్నారని, ప్రజలపై దొడ్డి దారిన భారం వేసి ఆ అప్పులు కడుతున్నాని, దీన్ని ఉపసంహరించుకోవాలని హరీశ్ రావు హెచ్చరించారు. పండగలు వస్తే పాపం..

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

## త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, ఆగస్టు 15 :**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగారాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ ఎస్.నిరంజన్ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఛైర్మన్, పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, డెయిరీ, పశు సంవర్ధక, అటవీ, విద్యా, వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ, నీటి పారుదల, మత్స్య శాఖల ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్ ను, వివిధ శాఖల శకటాల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. పతకాలు పొందిన పోలీసులకు మెడల్స్ బహూకరించారు. స్వాతంత్ర్య సమర యోధులను, వారి కుటుంబీకులను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం వివిధ పథకాల కింద మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. కంజర రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, విశ్వ వికాస్ హైస్కూల్, నవీపేట్ బాలికల జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు సాంస్కృతిక గేయాలపై చక్కటి అభినయం ప్రదర్శించారు. జిల్లా కేంద్రంలోని స్నేహా సొసైటీ రూరల్ రికన్స్ట్రక్షన్ స్వచ్ఛంద సంస్థకు చెందిన దివ్యాంగులైన చిన్నారులు దేశభక్తి గేయాలపై ప్రదర్శించిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ, పంద్రాగస్టు వేడుక శోభను మరింతగా పెంపొందింపజేసింది. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి అయిన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్.భూపతి రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.






# క్యాంప్ ఆఫీస్, జెడ్పి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, ఆగస్టు 15 :**

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పాలనాధికారి టి.వినయ్ కృష్ణారెడ్డి తన క్యాంప్ ఆఫీస్ తో పాటు జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి స్పెషల్ ఆఫీసర్ హెూదాలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, టీజీఓ సంఘం జిల్లా అధ్యక్షుడు కిషన్, కార్యదర్శి అమృత్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# జిపి కార్యదర్శి రజనీకాంత్ రెడ్డికి ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా బాల్కొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి ఉత్తమ పంచాయతీ కార్యదర్శి ప్రశంస పత్రాన్ని అందుకొన్నారు.



# జాతీయ జెండాను ఆవిష్కరించిన బిజెపి అధ్యక్షులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

స్వాతంత్ర దినోత్సవంలో భాగంగా బాల్కొండ మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో శుక్రవారం మండల అధ్యక్షుడు అంబటి నవీన్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జాతీయ జెండా ఆవిష్కరించిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజానిలయంలో శుక్రవారం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల త్యాగాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉత్తమ అధ్యాపకురాలు బుర్ర మానసకు అవార్డు అందజేత

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్**

విద్యార్థుల భవిష్యత్తు అధ్యాపకుల చేతుల్లోనే ఉందని ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కుష్బూ గుప్త అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఐటి డిఏ కార్యాలయంలో అవార్డులు అందజేశారు. గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో ఆంగ్ల విభాగంలో అత్యుత్తమైన ఫలితాలు అందించినందుకు బుర్ర మానసకు ప్రశంసా పత్రం అందజేసి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త అగస్టిన్ పాల్గొన్నారు.



# జాతీయ జెండాను ఆవిష్కరించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బాల్కొండ మండల కేంద్రంలో శుక్రవారం బాల్కొండ మండల అధ్యక్షులు గున్నాల వెంకటేష్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సంజీవ్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరవింద్, మండల మైనార్టీ అధ్యక్షులు జావీద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్, ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ చిట్యాల శ్రీనివాస్, కాంగ్రెస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ విక్కీ, యూత్ జనరల్ సెక్రెటరీ తేజ, మొహమ్మద్ యు నుస్, కుమ్మరి గంగాధర్, కుందారం శ్రీను, కుంట సంతోష్ గౌడ్, గోపుశన్న విద్యాసాగర్, మొహమ్మద్ అన్వర్, పుల్లాయి నవీన్, షేరు గడ్డం రవి, సయ్యద్ మజార్, సయ్యద్ రియాజ్ అలీ, షేక్ వహాబ్, పురుషోత్తం, అప్సర్ అజీజ్, మేక నగేష్, సయ్యద్ రియాజుద్దీన్, డి సాయన్న, సతీష్ గౌడ్ పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు సునీల్ కుమార్ రెడ్డి పరామర్శ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండలం జలాల్ పూర్ గ్రామానికి చెందిన తలారి నరేష్ ఇటీవల గుండె పోటుతో మరణించగా, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మల్లయ్య నాన్న భూమన్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా, కాంగ్రెస్ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# బాధిత కుటుంబని పరామర్శించిన మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు

**సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 15 బజార్ హత్నూర్**

సిరికొండ మండలం కేంద్రంలోని బోయవాడ కాలనీకి చెందిన సంటి లక్ష్మన్న అనే వ్యక్తి గత రాత్రి కురిసిన వర్షానికి మట్టి గోడలు అయినందున కూలిపోవడం జరిగింది ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నాయకులు వెళ్లి వారిని పరామర్శించి వివరాలడిగి తెలుసుకున్నారు సంటి లక్ష్మన్నకు భరోసా ఇస్తూ ఇందిరమ్మ ఇల్లు కూడా వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడే గజేందర్ అన్న దృష్టికి తీసుకువెళ్తామని చెప్పడం జరిగింది మరియు త్రుటిలో తప్పిన ప్రమాదంలో ప్రాణ నష్టం జరగలేదు అలాగే స్థానిక ఎమ్మార్వో కి సమాచారం చెప్పడంతో ఆర్ ఐ రాజేశ్వర్ పంపించి కూలిపోయిన గోడల ఫోటోలు మరియు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు షేక్ ఇమామ్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు నవీన్, మండల సీనియర్ నాయకులు, షేక్ ఇమామ్, కంచం లక్ష్మణ్,ఆత్మ డైరెక్టర్ జింక మల్లేష్, ఎ ఎం సి డైరెక్టర్ దుర్వ ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# ప్రకృతి ప్రకోపానికి బలవ్వాల్సిందేనా!

క్లౌడ్ బరస్ట్ ..ఈ మధ్య కొత్తగా వింటున్నదేమీ కాదు. క్యుములో నింబస్ మేఘాలు ఉరుము ఉరిమినట్లుగా కురియడంతో ఒకేచోట కుండపోత వానగా వస్తోంది. ఉమ్మడి ఎపిలో ఈ క్యుములో నింబస్ మేఘాల వల్లనే అప్పటి సిఎం రాజశేర్ రెడ్డితో పాటు, అయన పరివారం మృత్యువాత పడింది. ఇదంతా కేవలం ప్రకృతి విధ్వంసం వల్ల జరుగుతున్న విపరిణామంగా చూడాలి. మనం నిత్యం కొండలను గుట్టలను కొట్టేస్తున్నాం. అడవులను నరికేస్తున్నాం. కాశ్మీర్ ,ఉత్తరాఖండ్, కేరళ, హిమాచల్, ఎపి, తెలంగాణ ఇలా రాష్ట్రం ఏదైనా ప్రకృతిని నాశనం చేయడం వల్లనే ఉత్పాతాలు జరుగుతున్నాయి. వాటినుంచి మనం గుణపాఠం నేర్చుకోవడం లేదు. అడ్డుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఈక్రమంలో తాజాగా జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా 60 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి గాయాల పాలయ్యారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. ఇకపోతే ఉత్తరాఖండ్‌లో ఖీర్‌గంగా నది మెరుపు వరదతో ధరాలీ పట్టణంపై విరుచుకుపడిన తీరును కూడా చూశాం. ఎగువ ప్రాంతాల్లో జరిగిన క్లౌడ్ బరస్ట్ కారణంగా అనూహ్య స్థాయిలో భారీ వరద చోటుచేసుకుంది. వరద ధాటికి ధరాలీ పట్టణంలోని దాదాపు సగభాగం కొట్టుకుపోయింది. కొన్ని అడుగుల మేర పేరుకుపోయిన బురద తప్ప అక్కడ ఉన్నట్టి ఇళ్లు, హోటళ్లు, దుకాణాలు వంటివి ఏవీ ప్రస్తుతం కనిపించడం లేదు. వరద ధాటికి మూడు నాలుగు అంతస్తుల భవనాలు పేకమేడల్లా కూలిపోయాయని, యాత్రికుల కోసం నిర్మించిన 20–25 హోటళ్లు, పలు హోం స్టేలు ప్రస్తుతం కనపడటం లేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అధికారిక సమాచారం ప్రకారం 40 నుండి 50 ఇళ్లు కొట్టుకుపోయాయి. ఐదుగురు మరణించారు. ఉత్పాతం చోటు–చేసుకున్న సమయంలో పర్యాటకులు ఎవరైనా ధరాలీలో ఉన్నారా ఉంటే వారి పరిస్థితి ఏమిటి? అన్న దానితో పాటు–, స్థానికులందరూ క్షేమంగా ఉన్నారా అన్న అంశంపై కూడా స్పష్టత రావడం లేదు. దుర్ఘటన జరిగిన వెంటనే సమీపంలోని హర్సిల్‌లో ఉన్న సైనిక బృందాలు అక్కడికి చేరుకున్నాయి. ఆ సైనిక క్యాంపునకు చెందిన వారే 10 మంది వరద ధాటికి గల్లంతు కావడం గమనార్హం. మిగిలిన సైన్యం తమ శక్తి మేరకు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. క్లౌడ్ బరస్ట్ కారణంగా రహదారులు ధ్వంసం కావడం, నిరవధికంగా కురుస్తున్న వర్షంతో హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం అనుకూలించకపోవడం వంటి పరిస్థితులు దాపురిస్తున్నాయి. దుర్ఘటన జరిగిన తరువాత కూడా ఆ ప్రాంతంలో అధిక వర్షపాతం కురవడం కానీ, క్లౌడ్ బరస్ట్ వంటి ఉత్పాతాలు చోటు చేసుకోవడం చూస్తున్నాం. ఖీర్‌గంగ ఇలా ఉప్పొంగడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల కాలంలో 2018లో, 2021లో కూడా ఈ నదికి భారీగా వరదలు వచ్చి, తీవ్ర నష్టం వాటిల్లింది. 1835లో అతి పెద్ద వరద ఈ నదికి వచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పటి మాదిరే బురద వరద అప్పుడు కూడా ధరాలీని ముంచెత్తిందని, దాంతో అప్పటి పట్టణం పూర్తిగా ధ్వంసం అయిందని చెబుతున్నారు. ఆ శిథిలాలపైన ప్రస్తుత పట్టణం నిర్మాణ మైంది. ధరాలీకి ఎగువన ఖీర్ గంగా ప్రవాహాన్ని ఆనుకుని పెద్ద గడ్డిమైదానాలు, కొండలు, పాతకాలపు హిమాని నది శిథిలాలు ఉండటంతో వరదలు వచ్చిన ప్రతిసారీ బురద వెల్లువెత్తుతోందని జిల్లా అధికార యంత్రాంగం నిర్ధారించింది. మరోవైపు అభివృద్ధి పేరుతో పెద్దఎత్తున సాగుతున్న అడవుల విధ్వంసం కూడా ఉత్తరాఖండ్‌లో కొనసాగుతోంది. ఒక్క గత సంవత్సరంలోనే 998 హెక్టార్లలోని అటవీ ప్రాంతం నష్టపోయినట్లు అధికారిక నివేది వెల్లడించింది. 2021–24 మధ్య అటవీ ప్రాంతాల్లో 41 శాతం చెట్లను కోల్పోయినట్లు తాజాగా విడుదలైన ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక పేర్కొంది. విచ్చలవిడిగా సాగుతున్న ఈ తరహా విధ్వంసం కూడా ప్రకృతి ప్రళయాలకు కారణమౌతోంది. అదే విధంగా ఖీర్‌గంగా పొడవునా రక్షిత గోడ నిర్మించాలని స్థానిక ప్రజలు కొన్ని సంవత్సరాలుగా కోరుతున్నారు. అధికార యంత్రాంగం ఈ విషయాలపై దృష్టి సారిస్తే స్థానిక ప్రజలకు కొంత మేర ఊరట లభిస్తుంది.ఉమ్మడి ఎపిలోనూ వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వర్షం నీరు వస్తే పోయే దారులను ఆక్రమించి ఇళ్లు కట్టుకుంటున్నాం. దీంతో ఆకస్మిక వరదలు వస్తున్నాయి. మొన్నటికి మొన్న వరంగల్‌లో మరోమారు వర్షబీభత్సం సృష్టిం చింది. ఖమ్మంలో జోరుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో రోడ్లు చెరువులను తలపి స్తున్నాయి. చెరువులను మాయం చేసిన పాపానికి ఇలా తయ్యారయ్యింది. ఇకపోతే మూసీ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో మూసీ ఉధృతంగా ప్రవహించింది. పురానాపూల్ శ్మశాన వాటిక మునిగి పోయింది. గత రెండు రోజులుగా ఈ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ఉమ్మడి ఎపిలో పలు ప్రాంతాలు మళ్లీ వరదలకు గురవుతున్నాయి. వివిధ జిల్లాల్లో చిన్నా పెద్దా జలపాతాలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఇప్పుడు మనం చూస్తున్న వరదలు, వానలు సకాలంలో కురవక పోవడం, క్లౌడ్ బరస్ట్‌లు అన్నీ కూడా ప్రకృతి విధ్వంసానికి నిదర్శనాలు. పాలకులు వీటిపట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారు. ప్రజల్లో కూడా చైతన్యం రావడం లేదు. అందుకే వీటి విధ్వంసానికి మనం బలవ్వాల్సిందే.

# ఎందరో మహానుభావుల పోరాటాల ఫలితమే మన స్వాతంత్ర్యము.

## - ప్రభుత్వ సలహాదారు ముహమ్మద్ అలీ షబ్బీర్

## జిల్లా ఆదిలాబాద్ స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**



జిల్లా కేంద్రం ఆదిలాబాద్ లోని పోలీస్ గ్రౌండ్ లో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర వేడుకలకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎందరో మహానుభావుల పోరాటాల ఫలితంగా మనం స్వాతంత్రాన్ని సాధించుకున్నామని చెప్పారు. స్వాతంత్ర్య వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రజా ప్రతినిధులు ఎంపీ జీ నగేష్,ఎమ్మెల్యేలు పాయల్ శంకర్,వెడ్మ బొజ్జు,అనిల్ జాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ అడ్డి బోజారెడ్డి,అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా,కాజల్ సింగ్ ఐపీఎస్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ సలహాదారు ముహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన స్వాతంత్ర సమరయోధులకు,పుర ప్రముఖులకు,ప్రజాప్రతిదునులకు,ప్రభుత్వ యంత్రాంగానికి, పాత్రికేయ మిత్రులకు జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే విద్యార్థినీ విద్యార్థులకు ఆశీస్సులు అందజేశారు. ఎందరో మహానుభావుల పోరాటాల ఫలితంగా మనం స్వాతంత్రాన్ని సాధించుకున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరు గ్యారెంటీ లైన పథకాలను అర్హులందరికీ అందేలా చర్యలు చేపడుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించామని,ఈ పథకం ద్వారా మహిళలకు 6790 కోట్ల ఆదాయం చేకూరిందన్నారు.200 కోట్ల జీరో టికెట్ల మైలురాయి దాటిందన్నారు. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు సమకూర్చిందన్నారు. ఆర్టీసీ బస్సులలో 2.39 కోట్ల మంది మహిళలు ఉచితంగా పరిగణించారని,82.88 కోట్ల రూపాయలు మహిళలకు ఆదా చేయడం జరిగిందన్నారు. పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ, జులై 14 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 23 వేల 75 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు, 31,319 మందిని పాత రేషన్ కార్డులలో చేర్చడం జరిగిందన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 రూపాయలకు గ్యాస్ సబ్సిడీ క్రింద ఒకటి పాయింట్ 25 లక్షల మంది లబ్ధిదారులు కాగా ఇప్పటివరకు 4.33 లక్షల ఎల్పిజి సిలిండర్ లు సరఫరా చేయడం జరిగిందన్నారు. విద్యుత్ శాఖలో గృహజ్యోతి పథకము నందు 1.02 లక్షల మంది వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందించడం జరుగుతుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం 1290 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రలోనే అన్నదాతల సంక్షేమానికి 1,13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశామన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు 12 వేల పెట్టుబడి సాయం ప్రకటించామన్నారు. జూన్ 16 నుండి తొమ్మిది రోజుల్లో 9000 కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. కొత్తగా 1.2 లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయం అందించామని 7,78 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నామన్నారు. క్వింటాలుకు 500 రూ.లు బోనస్ ఇస్తున్నామన్నారు. సీజన్లో ఒకటి పాయింట్ 60 లక్షల మంది రైతులకు 329.77 కోట్ల రూపాయలు వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. జాతీయ ఆహార భద్రత పథకం కింద 3315 మంది రైతులకు 23.24 లక్షల కంది మినుములు జొన్న మినీ కిట్లను 100% సబ్సిడీతో ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో తొలివిడతగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామన్నారు. ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని 22,500 కోట్లు వెచ్చించామన్నారు. ఒక్క ఏడాదిలో 4,50,000 ఇండ్ల నిర్మాణం పూర్తి చేయబోతున్నామని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్య ఆరోగ్య రంగంపై 16,521 కోట్ల రూపాయలు వ్యయం చేశామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 251 మంది ఆరోగ్యశ్రీ వైద్య సేవలను వినియోగించుకున్నారని చెప్పారు. తలమడుగు బేల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా ఇన్చార్జి మంత్రిచే ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి రిమ్స్ లో క్రిటికల్ కేర్ భవన నిర్మాణం 23 కోట్లతో పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. పీఎం జన్మన్ పథకం కింద ఒక వంద 97 నివాస ప్రాంతాల్లో 13 బృందాల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఆగస్టు 2న రాజ్ భవన్ లో జరిగిన నీతి ఆయోగ్ రాష్ట్రస్థాయి సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ లో నార్నూర్ బ్లాక్ ను ఎంపిక చేసి రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారి చేతుల మీదుగా జిల్లాకు స్వర్ణ పథకం అందచేయబడిందని అన్నారు.ఇందుకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వం చేపడుతున్న విద్యాశాఖ అమ్మ ఆదర్శ పాఠశాల పథకం,పురపాలక శాఖ పట్టణ బీటీ రోడ్లు,సిసి రోడ్లు,మురికి కాలువల నిర్మాణాలు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా జిల్లాలో ఏడు బ్రిడ్జిలు మంజూరు కాగా 6 పూర్తయినవని, పీఎం జన్మన్ నిధుల కింద 44.28 కోట్ల రూపాయలతో 15 రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 71 అంగన్వాడి సెంటర్లు ఒక వంద ఐదు గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి డబ్బులు మంజూరై పనులు ప్రారంభించి పురగతిలో ఉన్నాయన్నారు. ఈ సంవత్సరం షెడ్యూల్ కులాల 92 మంది విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకంలో ప్రవేశాలు కల్పించడం జరిగిందన్నారు. మైనార్టీల సంక్షేమానికి విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించడానికి ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం ద్వారా 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించబడుతుందని, జిల్లాలో మల్టీ సెక్టోరల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద 4 ప్రెసిడెన్షియల్ పాఠశాలలు కాలేజీలు ఒక కామన్ సర్వీస్ సెంటర్ 2 హాస్టల్ భవనాలు ప్రారంభించడం జరిగిందన్నారు. మహిళా,శిశు, వికలాంగులు,వయవృద్ధుల సంక్షేమం, రెవెన్యూ శాఖలో భూభారతి,గిరిజన సంక్షేమం గ్రామీణ అభివృద్ధి పనులు, ఉపాధి కల్పన శాఖ ద్వారా జాబ్ మేళా నిర్వహించి 409 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగింది అన్నారు. జిల్లాలో పోలీసు యంత్రాంగం చేపడుతున్న చముత్రా,విద్యార్థుల ఆత్మరక్షణ ఆపరేషన్ జ్వాల కార్యక్రమం, విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తుందని, విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ సైబర్ క్రైమ్ డైలీ షి టీంలో పై ప్రజలకి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ను ప్రత్యేకంగా అభినందించారు. 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ చేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పం అన్నారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. చివరిగా అందరికీ మరొక్కసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

# వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

## నిర్మల్ కలెక్టరేట్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో

## పాల్గొన్నా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య...

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో ఆగస్టు 15.**

నిర్మల్‌లోని ఐడిఓసి., కలెక్టరేట్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ముఖ్య అతిథిగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. అధికారులు ఆయనకు పూల మొక్కలు అందజేశారు.సిరిసిల్ల రాజయ్య పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతాలాపన తర్వాత కార్యక్రమం ప్రారంభమైంది. తరువాత ఆయన ప్రసంగంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను వివరించారు. జిల్లా అధికారుల పనితీరుతో జిల్లా అన్ని రంగాలలో ముందంజలో ఉంటుందని అన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది మరింత ఉత్సాహంగా పని చేయాలని, జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని అన్నారు.ఈ వేడుకల్లో భాగంగా దేశభక్తిని పెంపొందించేందుకు పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. రాష్ట్ర ఆర్థిక కమిషన్ చైర్మన్, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గత సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన అనేక మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఒక్కొక్కరికి పది వేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు. నిర్మల్ జిల్లాకు సంబంధించిన వినూత్న మాసపత్రికను జిల్లా ప్రణాళిక శాఖ మరియు జిల్లా ప్రజా సమాచార శాఖ ఆధ్వర్యంలో విడుదల చేశారు.విధుల్లో ఉత్తమంగా పనిచేసిన జిల్లాలోని వివిధ విభాగాల ఉద్యోగులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభం అయిన వర్కింగ్ జర్నలిస్టులను నిర్లక్ష్యం జేశారు.పలువురు పోలీసు అధికారులకు సేవా పతకాలను అందజేశారు. ఈ అవార్డులు వారి ఉత్తమ పనితీరుకు నిదర్శనమని, అవార్డులు అందుకున్న అధికారులు మరింత ఉత్సాహంతో పనిచేయాలని రాజయ్య అన్నారు. అనేక మంది వికలాంగులకు ట్రైసైకిళ్లు మరియు ఇతర పరికరాలను అందించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో వివిధ విభాగాల కింద ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, అవినాష్ కుమార్, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

మండలం దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్యాంప్ ఆఫీస్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని మైదానంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయి, ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు ప్రశంసా పత్రాలు పంపిణీ చేసి, అభినందించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీజిల్లాలోని 495 మంది ముస్లిం మహిళలు, ఏడుగురు క్రిస్టియన్ మహిళలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ మహేష్ బి గితే కలిసి పంపిణీ చేశారు.



## డిపిఆర్ఓ విష్ణువర్ధన్ కు ఉత్తమ సేవా అవార్డు ప్రధానం

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో, ఆగస్టు 15.**

డిపార్ట్మెంట్‌లో అత్యుత్తమ సేవలకు గాను నిర్మల్‌లోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్, కలెక్టరేట్ లో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రధాన కార్యక్రమంలో డిపిఆర్ఓ నిర్మల్ విష్ణువర్ధన్ కు అవార్డు ప్రదానం చేశారు. రాష్ట్ర ఆర్థిక కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య చేతుల మీదుగా ఆయనకు అవార్డు మరియు ప్రశంసా పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ అభిలాషా అభినవ్, జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల, ఎఎస్పీ భైంసా అవినాష్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నిబంధనల ప్రకారం కలెక్టరేట్ లో జాతీయ పతాకావిష్కరణ : డిపిఆర్ఓ వి. శ్రీధర్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు నిబంధనలో ప్రకారం జాతీయ పతాకావిష్కరణ చేశారని ఎటువంటి ఉల్లంఘనలకు పాల్పడలేదని జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి వి. శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. షూ వేసుకుని జాతీయ జెండా ఆవిష్కరించడం వల్ల జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ అవమానిస్తున్నట్లు ఆరోపిస్తూ, కలెక్టర్ పట్ల అమర్యాదగా అసభ్య పదజాలంతో  తంగళ్ళపల్లి వార్తలు, ముచ్చర్ల స్నేహితులు, తదితర ముదలగు వాట్సప్ గ్రూప్ లలో తప్పుడు సందేశం పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు. ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా 2002 ప్రకారం జాతీయ పతాకావిష్కరణ చేసే సమయంలో వేసుకోవడం నిషేధమని ప్రత్యేకంగా ఎక్కడ రాయలేదని, ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు న్యాయమూర్తులు అందరూ ప్రోటోకాల్ ప్రకారం జెండా వందనం చేస్తారని, కావాలని రాజకీయ దురుద్దేశంతో కొంతమంది జిల్లాలో కలెక్టర్ పై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. చట్టబద్ధ నిబంధన కాదని తెలిపారు. కలెక్టర్ పట్ల తప్పుడు ఆరోపణలు చేస్తూ, అసభ్యంగా మెసేజ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని డి.పి.ఆర్.ఓ ఈ ప్రకటనలో హెచ్చరించారు.



## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి కృష్ణ..... నారాయణపేట జిల్లా**

మండలంలోని 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయలక్ష్మి,పోలీస్ స్టేషన్లో ఎస్సై ఎస్ఎం నవీద్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్,ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు,ఆయా ప్రైవేట్ పాఠశాలలో ప్రిన్సిపల్స్, కరస్పాండెంట్, అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా గ్రామాల్లో విద్యార్థులు పురవీధుల నుండి ర్యాలీ చేస్తూ బోలో భారత్ మాతాకీ జై అంటూ.... జై జవాన్....జై కిసాన్ అంటూ నినాదాలు చేస్తూ హర్గర్ తిరంగా ర్యాలీలు నిర్వహించారు.



## జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రత్యేక అధికారి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బాల్కొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు మర్కస్ కమిటీసభ్యులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ జెండా ఆవిష్కరించిన : ఏపీఎం బి గంగారం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బాల్కొండ మహిళా సమైక్య కార్యాలయంలో ఏపీఎం బి గంగారం జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ గణేష్, సీసీలు విజయలక్ష్మి, సుష్మ, నవీన్ కుమార్, సరళ సిఏలు సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధ్యాయురాలు పావనికి ఉత్తమ సేవా పురస్కారం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ చేతుల మీదుగా బందనకల్ పిఎస్ ఉపాధ్యాయురాలు పావని శ్యామ్ సుందర్ శర్మ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు.



## బిల్ కలెక్టర్ షబ్బీర్ ఖాన్ కు ఉత్తమ సేవా ప్రశంస పత్రం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్**

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్లో బీసీ కమిషన్ నిరంజన్, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయం బిల్ కలెక్టర్ మొహమ్మద్ షబ్బీర్ ఖాన్ ఉత్తమ సేవా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.



## వైద్య సిబ్బందికి సన్మానం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్**

ఆదిలాబాద్ మండలంలోని అంకోలి ఆసుపత్రి పరిధిలో ఉద్యోగులకు డా.సర్ఫరాజ్, సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా శాలువ, మెమంటోలతో సత్కరించడం జరిగింది, శశిధర్ ఖానాపూర్ మగ ఆరోగ్య కార్యకర్త రాటోడ్ నారాయణ కు, మావల మహిళా ఆరోగ్య కార్యకర్త ఇర్ఫానా కు, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఎన్ సిడి స్టాఫ్ నర్స్ ప్రతిమను సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో సూపర్ వైజార్స్ బి. సుభాష్, ఆడే సురేష్, శకుంతల, మేరీ, ఏం.ఎల్.హెచ్. పి లు పల్లవి, అశ్విని, మోహిజాద్దీన్, కృష్ణవేణి, అంజలి, పూనమ్, ఆకాంక్ష, స్టాఫ్ నర్స్ రాజ్య లక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా వైద్యదికారి నుండి ల్యాబ్ టెక్నిషన్ అబ్దుల్ సమీ ఉత్తమ సేవ ప్రశంసా పత్రం అందుకున్నట్టు డాక్టర్ తెలిపారు.




## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 15 బజార్ హత్నూర్ బోథ్**

79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీలకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వారికి మిఠాయిలు పంచి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల పోరాటం, ప్రాణ త్యాగలతో సాధించబడిన దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ సర్పంచ్ సురేందర్, మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, ఎలుక రాజు, సదానంద్, సుధీర్ రెడ్డి, ప్రవీణ్, ప్రశాంత్ గార్లతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ పుష్పానగేష్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరికీ 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పానగేష్ శుభాకాంక్షలు తెలియచేశారు శుక్రవారం ఉదయం 07:00 గంటలకు స్థానిక రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో రామచంద్రాపురం డివిజన్ ఓల్డ్ రామచంద్రాపురం జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ జెండా ఎగరవేశారు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పటాన్చెరు ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారని కార్పొరేటర్ దంపతులు తెలిపారు స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నట్లు తెలియచేశారు అనంతరం రామచంద్రాపురం లోని వివిధ పాఠశాలలలో కమ్యూనిటీ సెంటర్లలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్నట్లు తెలిపారు



# మహాత్ముల ఆశయాలతో ముందుకు సాగుదాం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత పట్టణంలోని దేశాయి మురళీధర్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థి తల్లిదండ్రులు పుర ప్రముఖుల సమక్షంలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మమ్మ చేతుల మీదగా స్వతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి స్వతంత్ర దిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మమ్మ మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రం కోసం ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగం చేసి బ్రిటిష్ పాలన నుంచి మనకు విముక్తి కల్పించారని అలాంటి మహానుభావుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని స్వతంత్ర మహా ఉద్యమంలో పాల్గొన్న స్వతంత్ర సమరయోధుల గురించి దేశ స్వాతంత్రం గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది అనంతరం ప్రతిభగల విద్యార్థులకు దేశాయి ప్రకాశ్ రెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరక్టర్ చిన్న వెంకటరెడ్డి దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి అధ్యక్షులు సయ్యద్ కలాం పాషా స్కూల్ ఉపాధ్యాయులు రాములు ల్యాబ్ శామ్ ఉపాధ్యాయురాలు అనంతలక్ష్మి శ్రీలత,మాసుం, బి.హరిత, శ్రావణి, సుధా, జ్యోతి,వరలక్ష్మి, బాలమణి, సిద్ది కు స్కూల్ సిబ్బంది విద్యార్థినీయుల తల్లిదండ్రులు పుర ప్రముఖులు పాల్గొనడం జరిగింది.



## శ్రీ క్షీర లింగేశ్వర ప్రైవేట్ పాఠశాలలో ఉల్లాసంగా కృష్ణాష్టమి వేడుకలు..

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణ పేట జిల్లా**

కృష్ణాష్టమి పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ క్షీర లింగేశ్వర ప్రాథమికోన్నత ప్రైవేట్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు కృష్ణ,గోపిక వేషధారణలో సందడి చేశారు. అనంతరం విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమానికి పోటీపడి రక్తి కట్టించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్ చారి,ఉపాధ్యాయులు జీవన్, విజయలక్ష్మి,కళావతి,స్వాతి, షాహిన్ బేగం, సుచిత్ర,ఊర్మిళ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అమరచింతలో రెపరెపలాడిన జాతీయ జెండా.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భ దినోత్సవం సందర్భంగా అమరచింత మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు పోలీస్ స్టేషన్ దగ్గర ఎస్సై హిమబిందు , మండల వ్యవసాయ కార్యాలయం దగ్గర అరవింద్, జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, డి ఎం ఆర్ ఎం పాఠశాల దగ్గర ప్రధానోపాధ్యాయురాలు పద్మ, బాలికల ఉన్నత పాఠశాల దగ్గర హెడ్మాస్టర్ కరుణాకర్, చేనేత సహకార సంఘం సంఘం దగ్గర సొసైటీ చైర్మన్ మహంకాళి చంద్రమోహన్, ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఎంపీడీవో శ్రీనివాసులు, మున్సిపాలిటీ కార్యాలయం దగ్గర కమిషనర్ సిహెచ్ నాగరాజ్ గౌడ్, తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్ జాతీయ జెండాను ఎగరవేశారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణ త్యాగ ఫలితంగా మనం స్వాతంత్ర దినోత్సవాన్ని సాధించుకున్నామని అన్నారు. అనంతరం స్వీట్లు మిఠాయిలు పంపిణీ చేశారు.



## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ సురేష్, ఎంపీడీవో లచ్చాలు, ఎస్సై సిహెచ్ గణేష్, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఎఎంసి చైర్మన్ తలారి రాణి నర్సింలు, సొసైటీ చైర్మన్లు అన్నం రాజేందర్ రెడ్డి, తన్నీరు బాపురావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్రెడ్డి, బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్రావు, బిజెపి మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతి కుమార్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



## తాసిల్దార్ సురేష్ కు ఉత్తమ సేవా పురస్కారం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస చేతుల మీదుగా ముస్తాబాద్ తాసిల్దార్ సురేష్ ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.



## డిఆర్డిఓ పిడి కిషన్ కు ఉత్తమ సేవా పురస్కారం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మంచిర్యాల**

మంచిర్యాల జిల్లా స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ చేతుల మీదుగా డిఆర్డిఓ పిడి కిషన్ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు.



### 30 లక్షల రూపాయల సొంత నిధులతో

# ఇంద్రేశం రహదారి మరమ్మతులు

### పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

పటాన్చెరు మండల పరిధిలోని ఓ ఆర్ ఆర్ జంక్షన్ నుండి ఇంద్రేశం మీదుగా బేగంపేట వరకు గల రహదారిని 30 లక్షల రూపాయల సొంత నిధులతో మరమ్మతులు చేపడుతున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు శుక్రవారం సాయంత్రం ఇంద్రేశం పరిధిలో చేపడుతున్న రహదారి మరమ్మతు పనులను ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంద్రేశం బచ్చుగూడ పోచారం రామేశ్వరంబండ పెద్దకంజర్ల ఐనోలు చిన్న కంజర్ల గ్రామాల పరిధిలో గృహనిర్మాణ రంగం శరవేగంగా అభివృద్ధి చెందడం మూలంగా పెద్ద ఎత్తున ట్రాఫిక్ పెరిగిందని తెలిపారు నిత్యం వేలాది వాహనాలు ఈ రహదారి గుండా ప్రయాణాలు సాగిస్తున్నాయని తెలిపారు గత ప్రభుత్వ హయాంలో రహదారి విస్తరణ కోసం 22 కోట్ల రూపాయలు మంజూరు కాగా సాంకేతిక కారణాల మూలంగా నిధులు రద్దు అయ్యాయని తెలిపారు తిరిగి రహదారి విస్తరణ కోసం ప్రస్తుత ప్రభుత్వానికి పూర్తిస్థాయి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని పేర్కొన్నారు తాత్కాలిక మరమ్మతుల కోసం రెండు నెలల క్రితం 20 లక్షల రూపాయల సొంత నిధులతో గుంతలు పూడ్చడంతో పాటు ప్యాచ్ వర్క్ చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు భారీ వర్షాల మూలంగా రహదారి అస్తవ్యస్తంగా తయారైందని పేర్కొన్నారు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవద్దన్న సంకల్పంతో తిరిగి 30 లక్షల రూపాయల సొంత నిధులతో ఇంద్రేశం నుండి ఐనోలు మీదుగా బేగంపేట వరకు రహదారి మరమ్మతుల పనులు ప్రారంభించడం



జరిగిందని తెలిపారు పూర్తి స్థాయి మరమ్మతుల కోసం ప్రభుత్వం 80 లక్షల రూపాయలు మంజూరు చేసిందని త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు మరమ్మత్తులు పూర్తయ్యే వరకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డిఈ రవీందర్ ఏఈ చంద్రశేఖర్ మాజీ సర్పంచ్ అంతిరెడ్డి బండి శంకర్ ట్రాఫిక్ ఎస్ఐ సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు

## పేదింటి కుమార్తె వివాహానికి ఆర్థిక సాయం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము తెర్లమద్ది గ్రామానికి చెందిన ఒక పేదింటి కుమార్తె వివాహానికి గూడెం వాస్తవ్యులు చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులు 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



# ఎర్రకోట వద్ద స్వాతంత్ర్య వేడుకలు

## వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే

న్యూఢిల్లీ,ఆగస్ట్15(సమయజ్యోతి):

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై భారత జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు. అయితే, కాంగ్రెస్ కీలక నేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలు మాత్రం ఎర్రకోట వేడుకలకు దూరంగా ఉన్నారు. వీరు ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనకపోవటంపై పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. సీటింగ్ సదుపాయాలు సరిగా ఉండవన్న కారణంతోటే ఈ ఇద్దరూ ఎర్రకోటకు వెళ్లలేదని తెలుస్తోంది. గత సంవత్సరం అనుభవాల దృష్ట్యా.. ఈ సంవత్సరం ఎర్రకోటకు వెళ్లటం మానుకున్నారని సమాచారం. అయితే, రాహుల్, ఖర్గేలు ఎర్రకోటకు ఎందుకు వెళ్లలేదన్నా దానిపై కాంగ్రెస్ పార్టీనుంచి ఎటువంటి అధికారిక ప్రకటన లేదు. ఇక, ఈ ఇద్దరు సోషల్ మీడియా వేదికగా దేశ ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ తన పోస్టులో.. 'ఈ స్వేచ్ఛ మన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల ఫలితం. ఇది స్వాతంత్ర్యం మాత్రమే కాదు.. నిజాయితీ, సమానత అనే పునాదిపై న్యాయం నిలిచేలా.. అద్భుతమైన భారత్‌ను నిర్మించాలనే సంకల్పం కూడా. ప్రతీ హృదయం గౌరవంతో, సోదరభావంతో నిండి ఉండాలి. ఈ అమూల్యమైన వారసత్వ గౌరవాన్ని కాపాడటం మనందరి కర్తవ్యం. జై హింద్, జై భారత్' అని పేర్కొన్నారు. ఖర్గే తన పోస్టులో.. 'మన ప్రజాస్వామ్యం ప్రతిష్టాత్మకంగా భావించే స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వ విలువలకు మనల్ని మనం తిరిగి అంకితం చేసుకోవడానికి స్వాతంత్ర్య దినోత్సవం ఒక పవిత్ర సందర్భం' అని రాసుకొచ్చారు.

# మాదాపూర్‌లో ఫెర్టిలిటీ సెంటర్ల గుట్టురట్టు

## ఆంధ్రాకు చెందిన తల్లీ కొడుకుల అరెస్ట్

హైదరాబాద్,ఆగస్ట్15(సమయజ్యోతి):

డాక్టర్ నమ్రత తరహాలోనే మరో ఆస్పత్రి గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో అక్రమంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఫెర్టిలిటీ- కేంద్రాల గుట్టు- రట్టయింది. మాదాపూర్‌లోని రెండు ఆస్పత్రుల్లో అక్రమంగా సరోగసి, ఎగ్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్లు- పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే ఫెర్టిలిటీ- కేంద్రాలపై పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఏపీకి చెందిన నర్రెద్దుల లక్ష్మి, ఆమె కుమారుడు నరేందర్‌రెడ్డిని అరెస్టు చేశారు. లక్ష్మి గతంలో ఎగ్ డోనర్, సరోగేట్ మదర్‌గా పని చేసినట్లు- సమాచారం. డబ్బు అవసరం ఉన్న పేద మహిళలను ఎంచుకున్న తల్లీ కొడుకులు ఎగ్ డోనర్, సరోగసి మదర్‌గా ఒప్పందాలు చేసి డబ్బు సంపాదిస్తున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. లక్ష్మి రెడ్డి మహారాష్ట్రలో మానవ అక్రమ రవాణా కేసులో నిందితురాలిగా ఉన్నారు.

మాదాపూర్‌లో ఫెర్టిలిటీ సెంటర్ల గుట్టురట్టు

ఆంధ్రాకు చెందిన తల్లీ కొడుకుల అరెస్ట్

హైదరాబాద్,ఆగస్ట్15(సమయజ్యోతి):

డాక్టర్ నమ్రత తరహాలోనే మరో ఆస్పత్రి గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో అక్రమంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఫెర్టిలిటీ- కేంద్రాల గుట్టు- రట్టయింది. మాదాపూర్‌లోని రెండు ఆస్పత్రుల్లో అక్రమంగా సరోగసి, ఎగ్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్లు- పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే ఫెర్టిలిటీ- కేంద్రాలపై పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఏపీకి చెందిన నర్రెద్దుల లక్ష్మి, ఆమె కుమారుడు నరేందర్‌రెడ్డిని అరెస్టు చేశారు. లక్ష్మి గతంలో ఎగ్ డోనర్, సరోగేట్ మదర్‌గా పని చేసినట్లు- సమాచారం. డబ్బు అవసరం ఉన్న పేద మహిళలను ఎంచుకున్న తల్లీ కొడుకులు ఎగ్ డోనర్, సరోగసి మదర్‌గా ఒప్పందాలు చేసి డబ్బు సంపాదిస్తున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. లక్ష్మి రెడ్డి మహారాష్ట్రలో మానవ అక్రమ రవాణా కేసులో నిందితురాలిగా ఉన్నారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ

## 25మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు

వరంగల్,ఆగస్ట్15(సమయజ్యోతి):

రాయపర్తి మండలం మైలారం గ్రామ శివారు ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టింది. వరంగల్ నుంచి తొర్రూరు వైపుకు వెళ్తున్న బస్సుని వరంగల్ వైపు వస్తున్న లారీ ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 25మందికీ ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాద సమయంలో బస్ లో సుమారు 44 మంది ప్రయాణికులు వున్నట్టు- ప్రాథమిక సమాచారం. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు ప్రారంభించారు. క్షతగాత్రులను 108లో చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి తరలించారు. లారీ క్యాబిన్లో లారీ డ్రైవర్ ఇరుక్కుపోయాడు. జెసిబి సహాయంతో లారీ క్యాబిన్లో ఇరుక్కుపోయిన డ్రైవర్ ను బయటకు తీశారు. సుమారు 2 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ప్రయాణికుల హాహాకారాలతో ఆ ప్రాంతమంతా భయానకంగా మారింది.

# తిరుమలలో పెరిగిన రద్దీ

తిరుమల,ఆగస్ట్15(సమయజ్యోతి):

వారంతపు సెలవుల నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వైకుంఠ క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు పూర్తిగా భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీవారి సర్వదర్శనానికి టోకెన్లు లేని భక్తులకు 24 గంటల సమయం పడుతుంది. వైకుంఠ క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు నిండిపోవడంతో భక్తులను ఆక్టోపస్ భవనం నుంచి తితిదే క్యూ లైన్లలోకి అనుమతిస్తోంది. స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు తితిదే సిబ్బంది అన్నప్రసాదాలు, నీరు, పాలు అందిస్తున్నారు.

# డిజిపి జింతేందర్‌కు మాతృ వియోగం

హైదరాబాద్,ఆగస్ట్15(సమయజ్యోతి):

రాష్ట్ర డీజీపీ జితేందర్‌కు మాతృవియోగం కలిగింది. జితేందర్ తల్లి కృష్ణ గోయల్(85) శుక్రవారం ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కృష్ణ గోయల్.. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. శనివారం ఉదయం మహాప్రస్థానంలో డీజీపీ తల్లి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. కృష్ణ గోయల్ మృతిపట్ల సిఎం రేవంత్ రెడ్డి, పలువురు రాజకీయ నాయకులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సంతాపం ప్రకటించారు. రాష్ట్ర డీజీపీ జితేందర్ మాతృమూర్తి మరణం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రగాఢ సంతాపం తెలిపారు. జితేందర్ కుటు-ంబానికి ఇది తీరని లోటు- అని పేర్కొన్నారు. వారి మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబసభ్యులకు దేవుడు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

# కాంగ్రెస్‌లో చేరిన రంగారెడ్డి బిఆర్ఎస్ నేతలు

హైదరాబాద్,ఆగస్ట్15(సమయజ్యోతి):

రంగారెడ్డి జిల్లాలో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. పార్టీకి చెందిన కీలక నేతతో పాటు- 250 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం రాజేంద్ర నగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ నేతలు మూకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసారు. బి ఆర్ ఎస్ పార్టి కీ చెందిన సంఘసేవకుడు సోమ శ్రీనివాస్ గుప్తా తో పాటు- సుమారు 250 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు- ఈ సందర్భంగా సోమ శ్రీనివాస్ గుప్తా అన్నారు.

# కన్నకొడుకును చంపిన తల్లి

## వివాహేతర బంధానికి అడ్డుగా ఉన్నాడని దుశ్చర్య

మెదక్,ఆగస్ట్15(సమయజ్యోతి):


మెదక్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది.. వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నాడని 25 ఏళ్ళ కన్న కొడుకుని తల్లి చంపేసింది. హత్యకు ప్రియుడు సైతం సహకరించారు. 9 నెలల తర్వాత అహ్మద్ పాషా (25) హత్య కేసును పోలీసులు ఛేదించారు. తూప్రాన్ (మం) వెంకటాయపల్లిలో ఘటన చోటు చేసుకుంది. యువకుడి మృతిపై ఎలాంటి ఫిర్యాదు రాకపోవడంతో 9 నెలలుగా విషయం బయటపడలేదు. పోలీసులు వివిధ చోట్ల మృతుడి పోస్టర్లు అంటించడంతో ఓ వ్యక్తి గుర్తుపట్టి పోలీసులకు వివరాలు అందించారు. ఆ వ్యక్తి వివరాల ఆధారంగా తల్లిని విచారించగా బాగోతం బయటపడింది. పోలీసుల కథనం ప్రకారం.. గతేడాది నవంబర్ 23న తూప్రాన్ పరిధిలోని హల్దీ వాగులో ఓ వక్తి శవం బయటపడింది. ఎవరో మర్డర్ చేసినట్లు- అనుమానం వ్యక్తం చేశారు. దీంతో కేసు నమోదు చేసి ఆ వ్యక్తి వివరాలు తెలుసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. మృతుడికి సంబంధించిన ఫొటోలు వైరల్ చేశారు. పోలీసులకు కొన్ని సాంకేతిక ఆధారాలు దొరికాయి. వెంకటాయపల్లికి చెందిన 25 ఏళ్ల అహ్మద్ పాషాగా గుర్తించారు. ఎవరు చంపారు అనే కోణంగా దర్యాప్తు చేశారు. దీంతో షాకింగ్ విషయం బయటకు వచ్చింది. అహ్మద్ తల్లి రెహనా(48) చంపినట్లు తేలింది. ఆమె భర్త చిన్నప్పుడే చనిపోవడంతో.. భిక్షపతి(55) అనే వ్యక్తితో 15 ఏళ్లుగా వివాహేతర సంబంధం కొనసాగించింది. ఈ విషయంలో తల్లి కొడుకుల మధ్య తరచూ గొడవలు చోటు- చేసుకునేవి. దీంతో ఆ తల్లి కొడుకు గొంతును తాడుతో బిగించి చంపేసింది. ప్రియుడితో కలిసి ఆ మృతదేహాన్ని వాగులో పారేసింది.

# గాంధీలది త్యాగాల చరిత్ర

## బిజెపికి అలాంటి చరిత్ర లేదు: జగ్గారెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్15(సమయజ్యోతి):

స్వాతంత్ర్య ఉద్యమం సమయంలో బిజెపి పాత్ర ఏమీ లేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్ రెడ్డి విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడి, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పూర్వీకులను అడిగితే వాస్తవాలు ఏమిటో చెబుతారని ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో అన్నారు. ఏఐసిసి అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై విమర్శలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని బిజెపి నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్యాగాల గురించి తెలియని బిజెపి నాయకులు త్యాగాల కుటుంబంపై నిందలు వేస్తున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. ధర్మం గురించి మాట్లాడే బిజెపి నేతలకు వారసత్వం గురించి తెలియదా? అని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ కుటుంబం కాశ్మీర్‌లోని బ్రాహ్మణ కుటు-ంబానికి చెందిన వారన్నారు. సోనియా, రాహుల్ గాంధీలకు ఉన్న గొప్ప గుణం బిజెపి నేతల్లో ఎవరికైనా ఉందా? అని ఆయన ప్రశ్నించారు. దేశ ప్రజలు గతంలో సోనియా గాంధీని ప్రధానిని చేయాలన్న భావనతో కాంగ్రెస్‌ను గెలిపిస్తే, సోనియా గాంధీ ఆ పదవిని తీసుకోకుండా ప్రధానిగా మన్మోహన్ సింగ్‌ను నియమించారన్నారు. త్యాగాల గురించి మీకు తెలుసా? అని ఆయన ప్రశ్నించారు. తనకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వకపోతే కొట్లాడుతానని జగ్గారెడ్డ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.



# పాలమూరులో ఆసక్తికర సన్నివేశం

## జెండా ఆవిష్కరణలో జూపల్లితో పాల్గొన్న అరుణ

మహబూబ్‌నగర్,ఆగస్ట్15(సమయజ్యోతి):

స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ఆసక్తికర సన్నివేశం చోటు-చేసుకుంది. ఒకే వేదికపై రాజకీయ ప్రత్యర్థులు కలిశారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.. బీజేపీ ఎంపీ డీకే అరుణలు ఒకే వేదికపై కనిపించారు. గతంలో ఈ ఇద్దరూ కాంగ్రెస్ కేబినెట్‌లో మంత్రులుగా పనిచేశారు. జెండా ఆవిష్కరణ, ప్రోటోకాల్ విషయంలో పలు సందర్భాల్లో ఇద్దరి మధ్య వివాదాలు చెలరేగాయి. మంత్రి హోదాలో జూపల్లి మహబూబ్ నగర్‌లో జెండా ఆవిష్కరణ చేయగా.. ఎంపీ హోదాలో డీకే అరుణ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు.జూపల్లి కృష్ణారావు తెలంగాణ రాష్ట్రానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు. కొల్లాపూర్ నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి.. ప్రస్తుతం రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో పర్యాటక శాఖ మంత్రిగా ఉన్నారు. మరోవైపు డీకే అరుణ తెలంగాణ రాష్ట్రానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకురాలు. గద్వాల నియోజకవర్గం నుంచి 2004 నుంచి 2018 వరకు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వచించారు. 2009లో వైఎస్ రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో స్థానం పొంది జిల్లా తరఫున రాష్ట్ర మంత్రివర్గంలో చోటు-పొందిన తొలి మహిళా నేతగా నిలిచారు. ప్రస్తుతం 2024లో మహబూబ్ నగర్ ఎంపీగా ఉన్నారు. పునర్వ్యవస్థీకరణకు ముందు ఇద్దరూ మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన వారే.



# ఉన్నత చదువుల కోసం అమెరికాకు కవిత తనయుడు

## ఫామ్‌హౌజ్‌కు వెళ్లి తండ్రి ఆశీర్వాదం తీసుకున్న కవిత

## కెసిఆర్ పిలుపుతో ఫామ్‌హౌజ్‌కు వెళ్లిన పలువురు నేతలు

గజ్వేల్,ఆగస్ట్15(సమయజ్యోతి):

తన కొడుకు ఉన్నత చదువుల కోసం అమెరికా వెళుతున్న సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ మేరకు కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం నాడు ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. కవిత చిన్న కుమారుడు ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో అతడికి తన తల్లిదండ్రుల ఆశీర్వాదం ఇప్పించేందుకు కవిత అత్తింటివారితో కలిసి ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున తన కుమారుడితో కలిసి.. కవిత అమెరికాకు బయలుదేరి వెళ్లనున్నారు. 15 రోజులపాటు- కవిత అమెరికాలో ఉండనున్నారు. కుమారుడిని అమెరికా యూనివర్శిటీ-లో జాయిన్ చేసి.. కొన్ని రోజులు ఆమె అక్కడే ఉండి.. అనంతరం హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ఇప్పటికే కవిత పెద్ద కుమారుడు అమెరికాలో ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న తర్వాత.. కవిత తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ బయలుదేరి వెళ్లనున్నారు.మరోవైపు మాజీ సీఎం కేసీఆర్ పార్టీలోని కీలక నేతలను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు రావాలని ఆదేశించారు. దీంతో కేటీ-ఆర్, హరీష్ రావులతోపాటు- పలువురు కీలక నేతలు ఇప్పటికే ఎర్రవల్లికి పయనమయ్యారు. మరికొద్ది రోజుల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల అంశంపై చర్చించనున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నట్లు- తెలుస్తోంది. అలాగే అసెంబ్లీ సమావేశాలు, కాళేశ్వరం ప్రాజెక్ట రిపోర్ట్ తదితర అంశాలపై చర్చించే అవకాశమున్నట్లు- సమాచారం.బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏప్రిల్‌లో వరంగల్ వేదికగా ఆ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభ అనంతరం ఆ పార్టీ చీఫ్ కేసీఆర్‌కు ఆయన కుమార్తె కవిత లేఖ రాయడం.. ఆ లేఖ ఇటీ-వల బహిర్గతం కావడంతో.. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ పార్టీలకు ఆయుధం దొరికినట్లు- అ రిస్తున్నారనే ప్రచారం సైతం సాగుతోంది. అలాంటి వేళ.. కవిత శుక్రవారం ఎర్రవల్లిలోని తన తండ్రి ఫామ్‌హౌస్‌కు చేరుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఆగివున్న ట్రాక్టర్‌ను ఢీకొన్న బస్సు

## ప్రమాదంలో పదిమంది దుర్మరణం

కోల్‌కతా,ఆగస్ట్15(సమయజ్యోతి):

స్వాతంత్ర్య దినోత్సవం రోజున విషాద ఘటన చోటు- చేసుకుంది. పశ్చిమ బెంగాల్‌లోని పుర్బా బర్ధమాన్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానిక జాతీయ రహదారి 19లోని నాలా ఫెర్రీ ఘాట్ వద్ద ఈ ఘటన చోటు- చేసుకుంది. శుక్రవారం వేకువజాము బర్ధమాన్ నుంచి దుర్గాపూర్ వెళ్తున్న ప్రైవేట్ ప్యాసింజర్ బస్సు ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనుక వైపు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 10 మంది ప్రయాణికులు మృతి చెందగా.. 35 మందికి గాయాలయ్యాయి. ప్రయాణికులంతా బిహార్ వాసులని తెలిసింది. వీరంతా గంగా నదిలో పవిత్ర స్నానాలు ఆచరించి తిరిగి వెళ్తున్నారు. ఈ ప్రమాద సమయంలో మొత్తం 45 మంది ప్రయాణికులు బస్సులో ఉన్నారు. చనిపోయిన వారిలో ఎనిమిది మంది పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. అలాగే గాయపడ్డ వారిలో ఆరుగురు పిల్లలు ఉన్నారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు.. సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్ జిల్లాలోనూ ఇవా(శుక్రవారం) ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ట్రక్కును కారు ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా.. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. బాగ్నాడి పోలీస్ స్టేషన్ పరిధి చిర్చారి గ్రామం సమీపంలో ఈ ఘటన చోటు- చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. 25 నుంచి 34 ఏళ్ల మధ్య వయస్సు గల ఏడుగురు స్నేహితులు.. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నుంచి అంతర్రాష్ట్ర పర్యటనకు బయలుదేరారు. ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న తర్వాత.. ఛత్తీస్‌గఢ్ మీదుగా ఒడిశాలోని పూరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కారు డ్రైవర్ నిద్రమత్తులో ఉండడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసుల దర్యాప్తులో తేలింది. డ్రైవర్ నిద్రలోకి జారుకోగానే వాహనం డివైడర్‌ను దూకి ఎదురుగా ఉన్న లేన్‌లోకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టింది. దీంతో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్‌కు చికిత్స అందిస్తున్నారు.

# జిఎస్టీ మోసంలో వ్యాపారి అరెస్ట్

హైదరాబాద్,ఆగస్ట్15(సమయజ్యోతి):

జీఎస్టీ మోసం బయటపడింది. ఈ కేసులో అంబికా స్టీల్ మేనేజ్‌మెంట్ పార్టనర్‌ను సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. సరుకుల వాస్తవ రవాణా లేకుండా ఈ-వే బిల్లులు సృష్టించినట్టు- నిర్ధరణ అయింది. నకిలీ ఇన్‌వాయిస్‌లు జారీ చేసి తప్పుడు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందినట్టు- గుర్తించారు. ఈమేరకు రాష్ట్ర జీఎస్టీ అధికారుల ఫిర్యాదుతో ఈ ఏడాది జులై 30న అంబికా స్టీల్ మేనేజింగ్ పార్టనర్‌పై ఎఫ్ఐఆర్ నమోదైంది. గోవాకు పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరికొందరి కోసం గాలిస్తున్నట్టు- పోలీసులు తెలిపారు.

# ఆస్ట్రేలియాలో స్వాతంత్ర్య వేడుకలు

## అడ్డుకోబోయిన ఖలిస్తానీ అనుకూల వాదులు

న్యూఢిల్లీఆగస్ట్15(సమయజ్యోతి):

ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించుకున్నారు. ఆస్ట్రేలియా లోని కాన్సులేట్ కార్యాలయంలో కూడా వేడుకల నిర్వహణకు సిద్ధం కాగా.. అక్కడకు వచ్చిన ఖలిస్థానీయులు రెచ్చిపోయారు. మెల్‌బోర్న్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించేం దుకు భారతీయులు కాన్సులేట్ వద్ద హాజరయ్యారు. దేశభక్తి గీతాలు పాడుతుండగా.. కొందరు ఖలిస్థానీలు చొరబడ్డారు. అనంతరం తమ జెండాలు ఊపుతూ నినాదాలు చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకుని.. ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇటీ-వల మెల్‌బోర్న్‌లోని ఓ హిందూ ఆలయంపై గుర్తుతెలియని వ్యక్తులు విద్వేషపూరిత వ్యాఖ్యలు రాసిన సంగతి తెలిసిందే. ఆలయం గోడలపై హిట్లర్ చిత్రాన్ని ఉంచి, దానిపై 'గో హోమ్ బ్రౌన్..' అని రాశారు. అంతకుముందు కూడా కొందరు దుండగులు ఓ భారతీయ విద్యార్థిపై దాడి చేసి జాత్యహంకార వ్యాఖ్యలు చేశారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ భారతీయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ కాలంగా భారత్‌తో తమ స్నేహం కొనసాగుతోందని, న్యూఢిల్లీ విజయాన్ని తాము కూడా నిర్వహించుకుంటు-న్నామని చెప్పారు.

# దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య వేడుకలు

## అభినందనలు తెలిపిన అమెరికా,రష్యా తదితర దేశాలు

న్యూఢిల్లీఆగస్ట్15(సమయజ్యోతి):

దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రధాని నరేంద్రమోడీ ఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుక కోసం ఎర్రకోట పరిసరాల్లో 11 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. 'నయా భారత్ ఇతివృత్తంతోఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా, సింగపూర్, మాల్దీవుల నుంచి సందేశాలు అందాయి. భారత్‌తో తమ బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఈ సందర్భంగా ఆయా దేశాధినేతలు, మంత్రులు పేర్కొన్నారు. తమ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని సగర్వంగా నిర్వహించుకుంటున్న భారత ప్రజలకు అమెరికా ప్రజల తరపున విదేశాంగ మంత్రి మార్కో రూబియో శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్, ప్రపంచంలో పురాతన ప్రజాస్వామ్యమైన యూఎస్‌ల మధ్య చారిత్రాత్మక సంబంధం కొనసాగుతోందని పేర్కొన్నారు. భారత్, అమెరికా సంబంధాలు ఎంతో దృఢమైనవని, ఇరు దేశాలు మరింత శక్తివంతమైన ఒప్పందాలను చేసుకోవడం కోసం ఎదురు చూస్తున్నామని వెల్లడించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. న్యూఢిల్లీ సామాజిక ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక ఇతర రంగాల్లో విజయాన్ని సాధిస్తూ.. వేగవంతంగా ముందుకు సాగుతోందని, ప్రపంచ వేదికపై తగిన గౌరవం పొందుతోందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఎజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంతో చురుకుగా వ్యవహరిస్తోం దన్నారు. భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విలువైనదిగా భావిస్తున్నాం. మా ఉమ్మడి ప్రయత్నాల ద్వారా బహుళ రంగాల్లో నిర్మాణాత్మక, ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటు-న్నామని వివరించారు. భారత్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. భారత్, ఇజ్రాయెల్ మధ్య ఉన్న స్నేహబంధం ఇలాగే కొనసాగాలని కోరుకుంటు-న్నట్టు- ఇజ్రాయెల్ ఎంబసీ ఒక ప్రకటనలో పేర్కొంది. మాల్దీవులకు న్యూఢిల్లీ ఎల్లప్పుడూ విశ్వసనీయ అభివృద్ధి భాగస్వామిగా ఉంటుందని, ఇరు దేశాల మధ్య ఉన్నతస్థాయి సంబంధాలు మరింత ముందుకు వెళ్లాలని కాంక్షిస్తున్నట్టు- మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు ప్రకటించారు. భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్ ప్రకటించారు. ఈ వారం ప్రారంభంలో న్యూఢిల్లీతో జరిపిన చర్చలు ఇరు దేశాల బంధాన్ని మరింత బలోపేతం చేశాయని , మరిన్ని దౌత్యసంబంధాల కోసం ఎదురు చూస్తున్నామని ప్రకటించారు.

# కుటుంబానికి..వేములవాడ ప్రెస్ క్లబ్ ఆర్థిక సహాయం

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

ఇటీవలే గుండెపోటుతో సిరిసిల్లలో మృతి చెందిన పాత్రికేయులు, వేములవాడ పట్టణ వాసి, గర్దాస్ ప్రసాద్ కుటుంబానికి శుక్రవారం వేములవాడ ప్రెస్ క్లబ్ సభ్యులు రూ.44 వేల ఆర్థిక సహాయాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ, జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా చేతుల మీదుగా అందజేశారు. ఆపద సమయంలో తోటి జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలబడటం ప్రతి జర్నలిస్టు బాధ్యత అని వారూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు భాస్కర్ రెడ్డి పాశం, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు సయ్యద్ అలీ, ప్రధాన కార్యదర్శి జితేందర్, విష్ణు, రియాజ్ పాల్గొన్నారు.



# స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి వర్ధంతి

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

## చిట్టెం రాంమోహన్ రెడ్డి మండల నాయకులు...

సమయజ్యోతి న్యూస్ కృష్ణ నారాయణ పేట జిల్లా

మండలంలోని గుడేబల్లూర్ గ్రామం టై రోడ్డులో చిట్టెం నర్సిరెడ్డి వర్ధంతి సందర్భంగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల నాయకులు శివరాజ్ పాటిల్, మాజీ సర్పంచ్ వై.శివప్ప,రాజప్ప గౌడ, విజప్ప గౌడ అమర్ కుమార్ దీక్షిత్,బర్మానోళ్ల సురేష్ గౌడ్,గిరి జోష్, జిందప్ప, హన్మంతు, భీమ్,రవి కుమార్, సురేష్,గిర్నీ శంక్రప్ప, సురేష్, కృష్ణయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ ఎస్ సి లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినికి నగదు బహుమతి

## బహుమతి అందజేసిన మంత్రి

## వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ మరియు ఎమ్మెల్యే...

సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణపేట జిల్లా

79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని 2024%-%25 విద్యా సంవత్సరంలో జిల్లాలోని ప్రథమ స్థానం సాధించిన ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలల్లో చదివి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు, విద్యార్థినులకు ప్రోత్సాహకంగా ?10,000 నగదు బహుమతిని మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారులు ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ కృష్ణ పాఠశాలకు చెందిన ఎస్.ఎస్.సి. విద్యార్థిని సి. రేఖ జిల్లా ప్రథమ స్థానం సాధించి, ?10,000 నగదు బహుమతి మరియు సర్టిఫికేట్ ఆఫ్ అప్రిషియేషన్ శుక్రవారం మంత్రి చేతుల మీదుగా స్వీకరించారు.



# రాజ్‌భన్ ఎట్‌హోమ్‌కు సిఎం రేవంత్ హాజరు

హైదరాబాద్,ఆగస్ట్15(సమయజ్యోతి):

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాజ్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమం జరిగింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇచ్చిన తేనీటి విందుకు సీఎం రేవంత్‌రెడ్డి , డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు- పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన వారి వద్దకు గవర్నర్, సీఎం వెళ్లి పలకరించారు. ఏటా స్వాంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇలా కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

# విజయవాడ రాజ్‌భవన్‌లో ఎట్‌హోమ్

## సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ హాజరు

విజయవాడ,ఆగస్ట్15(సమయజ్యోతి):

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడలోని రాజ్ భవన్‌లో శుక్రవారం సాయంత్రం ఎట్ హోమ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు- ఆయన భార్య అన్నా లేజినోవా దంపతులు హాజరయ్యారు. అలాగే ఐటీ- , విద్య శాఖల మంత్రి నారా లోకేష్‌తోపాటు- పలువురు మంత్రులు పాల్గొన్నారు. పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు- వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్.. అతిథుల వద్దకు స్వయంగా వెళ్లి వారిని ఆత్మీయంగా పలకరించారు.

# ఎందరో త్యాగమూర్తుల పోరాటమే స్వాతంత్ర్యం: బాలకృష్ణ

హిందూపురం,ఆగస్ట్15(సమయజ్యోతి):

హిందూపురం లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనం ఈరోజు ఊపిరి పీల్చుకుంటున్నామంటే ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితమే మనకి స్వాతంత్ర్యం వచ్చింది అన్నారు.. ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం.. అందులో పూజారిగా మాత్రమే నేను వ్యవహరిస్తాను. గతంలో మా నాన్న ఎన్టీఆర్ ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తాను. ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తాను అన్నారు. ఇక, హిందూపురాన్ని అభివృద్ధి చేస్తాము. ఈ నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించమని కేంద్ర మంత్రులతో మాట్లాడడం జరిగిందని ఆయన అన్నారు. అటు- సినిమా రంగంలోనూ, రాజకీయంగానూ ప్రజల ఆశీస్సులు తనకు శ్రీరామరక్ష అని బాలకృష్ణ అన్నారు.

# నాగాలాండ్ గవర్నర్ గణేశన్ మృతి

చెన్నై,ఆగస్ట్15(సమయజ్యోతి):

నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ కన్నుమూశారు. శుక్రవారం చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తన 80వ ఏట మృతి చెందారు. ఇటీవలే ఆగస్టు 8న చెన్నైలోని తన ఇంట్లో కిందపడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. అప్పటి నుంచి అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన తుదిశ్వాస విడిచారు. గణేషన్ తమిళనాడు బీజేపీకి చెందిన సీనియర్ నేత. ఆర్ఎస్ఎస్ నేపథ్యం కూడా ఉంది ఆయనకు. 2023 ఫిబ్రవరి 19 నుంచి నాగాలాండ్ గవర్నర్ గా పనిచేస్తున్నారు. నాగాలాండ్ కు పనిచేసిన వారిలో ఆయన 19వ గవర్నర్. అంతకు ముందు ఆయన మణిపూర్ కు 17వ గవర్నర్ గా కూడా పనిచేశారు. 2021 ఆగస్టు 27 నుంచి 2023 ఆగస్టు 19 మధ్య కాలంలో మణిపూర్ గవర్నర్ గా పనిచేశారు. అదే విధంగా 2022 జులై 18 నుంచి 2022 నంబర్ 17 మధ్య కాలంలో వెస్ట్ బెంగాల్ గవర్నర్ గా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. గవర్నర్ పదవులు చేపట్టక ముందు ఆయన రాజ్య సభ సభ్యునిగా పనిచేశారు. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎంపీగా కొనసాగారు. గణేషన్ 1945 ఫిబ్రవరి 16న బ్రాహ్మణ కుటు-ంబంలో ఇలక్కుమిరకవన్, అలమేలు దంపతులకు జన్మించారు. చిన్నతనంలో తండ్రి మరణించడంతో అతని అన్న దగ్గర ఉండి చదువుకున్నారు. ఆ తర్వాత ఆర్ఎస్ఎస్ లో జాయిన్ అయ్యి ప్రచారక్ గా పనిచేశారు.తమిళనాడులో బీజేపీ పార్టీ బలోపేతానికి నిర్విరామంగా కృషి చేసిన గణేషన్ మృతి తీరని లోటని బీజేపీ వర్గాలు భావిస్తున్నాయి.

# పార్టీ మార్పు ఊహాగానాలు మాత్రమే

## ప్రచారాలను తిప్పికొట్టిన పైలట్ రోహిత్ రెడ్డి

వికారాబాద్,ఆగస్ట్15(సమయజ్యోతి):

పార్టీ మార్పుపై మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి క్లారిటీ- ఇచ్చారు. తాను పార్టీ మారుతానని వస్తున్న పుకార్లను నమ్మొద్దంటూ తాండూరు మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో తనపై వస్తున్న వార్తలను ఖండించారు. ప్రజలను మభ్యపెట్టేందుకు తనపై బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారన్నారు. గువ్వల బాలరాజును తానే పంపించానని మరికొందరి ఎమ్మెల్యేలను బీజేపీలోకి తీసుకెళ్తానన్నది అవాస్తవమన్నారు. బీజేపీ తనపై ఎన్ని కుట్రలు చేసిన వారికి లోంగలేదని స్పష్టం చేశారు. సొంత లాభంకన్న తాండురు అభివృద్ధి ముఖ్యమన్నారు. బీఆర్ఎస్‌లో సైనికుడిలా పనిచేస్తానని చెప్పారు.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవెర్చాలని డిమాండ్ చేశారు. త్వరలో నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులతో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. ఇటీవల అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. అయితే, ఆ షాక్ నుంచి బీఆర్ఎస్ పార్టీ తేరుకోక ముందే తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి కారు పార్టీకి రాజీనామా చేసి త్వరలోనే బీజేపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటు-న్నట్లు-గా వార్తలు వచ్చాయి. సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేశాయి.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన. మార్కెట్ చైర్మన్ ఎం. డి.రహిమతుల్లా.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆత్మకూరు వనపర్తి జిల్లా.

ఆత్మకూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణంలో మార్కెట్ చైర్మన్ ఎం. డి. రహిమతుల్లా జాతీయ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా కార్యక్రమన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతులందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. మన దేశాన్ని బ్రిటిష్ వారు 200 ఏళ్ళు పాలించారని అన్నారు. వారు మన దేశ సంపదను కొల్లగొట్టుకొని వెళ్లారని అన్నారు. మన దేశ స్వాతంత్రం కోసం అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్,మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, షాహిద్ భగత్ సింగ్, ఝాన్సీ లక్ష్మీబాయి లాంటి మహానుభావుల త్యాగ ఫలితం ఎంతో ఉందని అన్నారు.అనాడు వారు చేసిన పోరాటం వలన నేడు స్వతంత్ర ఫలితాలను అనుభవిస్తున్నామని అన్నారు.నా బాల్యంలో మా ఇంటి పక్కనే ఉన్న జాతర మైదానంలో ఉన్నజడ్పీ పాఠశాలలో జెండా వందనం కార్యక్రమంలో పాల్గొని సంబరపడే వానినని అన్నారు. నేను నా తోటి స్నేహితులు కలసి మా కొట్టంకు మూడు రంగుల కాగితాలు కట్టి జెండా ఎగరవేసి ఆనందాన్ని పంచుకునే వారమని అన్నారు. మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆశీస్సులతో నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు తీసుకోన్న తర్వాత జాతీయ జెండాను ఆవిష్కరణ చేసే అవకాశం నాకు రావడం నేను అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. కులాలు వేరైనా, మతాలు వేరైనా మనమంతా భారతీయులమని అన్నారు. మనందరిలో దేశభక్తి గుండె నిండా ఉండాలని అన్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలతోనే ఏదైనా సాధ్యం

### మహిళా సాధికారితకు బాబుపెద్దపీట

### చెల్లితో రాఖీ కట్టించుకోలేని జగన్ విమర్శలా

### స్త్రీశక్తి పథకం ప్రారంభోత్సవంలో లోకేశ్

విజయవాడ,ఆగస్ట్15(సమయజ్యోతి):

అద్భుతాలన్నీ మహిళలతోనే సాధ్యమవుతాయని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ అన్నారు. మహిళలకు సాధికారత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడేదని కొనియాడారు. ఆవకాయ పెట్టాలన్నా.. అంతరిక్షంలోకి వెళ్లాలన్నా.. అది మహిళలతోనే సాధ్యమవుతుందని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. మహిళల పేరిట ఇళ్ల పట్టాలు, సంక్షేమ పథకాలు అమలు చేసింది సీఎం చంద్రబాబేనని చెప్పారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసిందీ సీఎం చంద్రబాబే అని వెల్లడించారు. మహిళలను అన్ని విధాలా అభివృద్ధి చేసేలా చంద్రబాబు చర్యలు తీసుకున్నారని వివరించారు. మహిళలను కించ పరిచేలా సీరియళ్లు, చిత్రాలు రాకుండా చట్టాన్ని తీసుకురావాలని తాను ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు.శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్త్రీ శక్తి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు– మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మహిళలకు ప్రత్యేక వర్సిటీ– ఏర్పాటు– చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతోందని గుర్తు చేశారు. కొంత మంది మహిళలను కించపరిచేలా మాట్లాడుతున్నారంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు లోకేష్. అసెంబ్లీ సాక్షిగా తన తల్లిని అవమానించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సొంత చెల్లితో రాఖీ కట్టించుకోని అన్న.. మహిళల గురించి మాట్లాడుతున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మండిపడ్డారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తోలు తీస్తామని హెచ్చరించారు మంత్రి లోకేష్. గతంలో మద్యపాన నిషేధం చేస్తానని ఓ రాక్షసుడు చెప్పాడన్నారు. కానీ.. జే బ్రాండ్స్ తీసుకొచ్చి ప్రజల ప్రాణాలు తీశారంటూ గత వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. తల్లి, చెల్లిని పట్టించుకోని వ్యక్తి.. ఇతర మహిళలకు న్యాయం చేస్తారా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తల్లి మీద కేసు గెలిస్తే.. సంబరాలు చేసుకున్నారంటూ జగన్‌పై మంత్రి లోకేష్ నిప్పులు చెరిగారు. తల్లి, చెల్లికి న్యాయం చేశాకే తన గురించి మాట్లాడాలని వారిని కోరుతున్నానంటూ వైసీపీ అగ్రనాయకత్వానికి లోకేష్ కియర్ కట్‌గా స్పష్టం చేశారు. భూమి కంటే ఎక్కువ భారం మోసేది మహిళలేనన్నారు. మహిళల అభ్యున్నతికి పాటు– పడుతున్నది టీడీపేనేనని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తిలో సగం వాటా అమలు చేసింది కూడా టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆరే అని గుర్తు చేశారు.

## జూనియర్ కళాశాల విద్యార్థినులకు 50 వేల నగదు పురస్కారం

### అందించిన ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

జిల్లా కేంద్రం ఆదిలాబాద్ లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర వేడుకలను నిర్వహించగా సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆపరేషన్ సింధూర్ అను గేయం పై ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులకు స్వాతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు ముహమ్మద్ అలీ షబ్బీర్ జ్ఞాపికతో పాటు 50 వేల నగదు పురస్కారాన్ని అందజేశారు.



## ఉత్తమ ఎం. పి. ఓ గా అవార్డును అందుకున్న నరసింహయ్య.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మండల పంచాయతీ అధికారి నరసింహయ్యకు ఉత్తమ ఎంపీఓ అవార్డు ను 79 వ, స్వాతంత్రం దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ జిల్లా ఇన్చార్జి పట్నం మహేందర్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి చేతుల మీదుగా జిల్లా కేంద్రం లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు.



## అమరచింత ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎం, స్వాతి.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత ఎస్సైగా ఎం,స్వాతి శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.స్వాతి జోగులాంబ గద్వాల పోలీసు కార్యాలయంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ అమరచింత కు బదిలీపై వచ్చారు.శాంతిభద్రతల పరిరక్షణకు పట్టణ ప్రజలు సహకరించాలని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ప్రజలను కోరారు.




## జిల్లా ఫోటోగ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

ఆదిలాబాద్ జిల్లా ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యుత్ తరంగణి ఫంక్షన్ హాల్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.వేడుకల్లో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దోడ అశోక్,జిల్లా ప్రధాన కార్యదర్శి బి హరికృష్ణ,ఉపాధ్యక్షులు ఎం ప్రవీణ్,కోశాధికారి ఎన్.సంతోష్,సంయుక్త కార్యదర్శి బి.విశాల్,జాయింట్ సెక్రెటరీ ఆర్ విజయ్ కుమార్ జిల్లా లోని అసోసియేషన్ కి సంబంధించిన ఆల్ ఎక్సక్యూటివ్ మెంబర్స్ పాల్గొన్నారు.



## వన్నెల్ బి లో బీజేపీ తిరంగా యాత్ర

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం వన్నెల్ బి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు అంబటి నవీన్ ఆధ్వర్యంలో భారత సైనికులు త్యాగాలకు గౌరవంగా తిరంగా యాత్ర నిర్వహించారు. గ్రామం ప్రజలతో కలిసి, 50 మీటర్ల త్రివర్ణ పథుకాన్ని ఊరేగింపుగా ఈ యాత్ర సాగింది. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగులాపల్లి రాజేశ్వర్, మండల ప్రధానకార్యదర్శి జమిలిగిరి సాయికిరణ్, నాయకులు తోట చిన్నయ్య, ఆరెపల్లి నర్సయ్య, లింగాగౌడ్, సిరియాల జగన్, శ్రీనివాస్, బుస సత్యనారాయణ, కాల రవి, గాడిలా రాజేందర్, నందిన్, అశోక్, శేఖర్, కార్తీక్, రవి, ఎద్దండి నరసయ్య, నవీన్, లింగం, రాంకిషన్, దేవేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు ఉట్లోత్సవం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్. మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీ వాటర్ ట్యాంక్ సమీపంలో ఉన్న ఇస్కాన్ సెంటర్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వరదరాజు దాస్, భక్త బృందం సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం ఇస్కాన్ సెంటర్ లో ప్రభూజీలతో కలిసి కృష్ణాష్టమి వేడుకలకు సంబంధించిన పోస్టర్లను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా వరదరాజుదాస్ ప్రభూజీ మాట్లాడుతూ 16 న జిల్లా కేంద్రం లోని టీటీడీ కల్యాణ మండపంలో సాయంత్రం 4:00 గంటల నుంచి ఉట్లోత్సవం తో పాటు స్వామి వారికి అభిషేకాలు నిర్వహిస్తున్నామన్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. 17 న సెంటర్ లో ఉదయం 5:00 గంటలకు మంగళహారతి, వివిధ వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఇస్కాన్ వ్యవస్థాపకులు కృష్ణ కృపామూర్తి భక్తి వేదాంత స్వామి ప్రభుపాదుల వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



## విలేజ్ సర్వేయర్‌కు ఉత్తమ సేవా అవార్డు

అనంతపురం,ఆగస్ట్15(సమయజ్యోతి):

పుట్లూరు మండల పరిధిలోని మడ్డిపల్లి సచివాలయంలో విలేజ్ సర్వేయర్ గా విధులు నిర్వహిస్తున్న ఆనంద ప్రసాద్ కు ఉత్తమ సేవ అవార్డు లభించింది. స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ చేతుల మీదుగా అనంతపురంలో ఆనంద్ ప్రసాద్ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. మండలంలోని మిగతా విలేజ్ సర్వేర్లు ఆనంద ప్రసాద్ ను అభినందించారు.

## తహసిల్దార్‌కు పవన్ అవార్డు బహుకరణ

కాకినాడ,ఆగస్ట్15(సమయజ్యోతి):

యు కొత్తపల్లి మండల తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న జి చిన్నారావుకు శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవ అవార్డును డిప్యూటీ– సీఎం చేతుల మీదుగా అందుకున్నారు. మండలంలో తహసిల్దారుగా చేస్తున్న సేవలకు గాను ఆయనకు ఉత్తమ సేవ పురస్కార్ అవార్డు వరించింది. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది గ్రామస్తులు చిన్నారావుకు అభినందనలు తెలిపారు.

# ఎగువ నుంచి వరదను,బురదను భరిస్తున్నాం

## అదే వృధానీటిని వాడుకుంటే తప్పేంటి - రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం

### బనకచర్లతో ఎవరికీ నష్టం లేదన్న



విజయవాడ,ఆగస్ట్15(సమయజ్యోతి):

పంద్రాగస్టు వేడుకల్లో బనకచర్లపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్లతో ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. బనకచర్లపై ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదని.. సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వాడుకుంటాం అని అన్నారు. విజయవాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లోమాట్లాడుత..ఎగువ రాష్ట్రాల వరద నీటితో నష్టాలనూ భరిస్తున్నామని.. అదే వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరమేంటి? అని పరోక్షంగా తెలంగాణ సర్కార్‌కు ప్రశ్నను సంధించారు. వరదను భరించాలి కానీ ఆ నీటిని వాడుకోవద్దా? అని నిలదీశారు. కాగా రాయలసీమను నీటితో సశ్యశామలంగా చేసేందుకు బనకచర్ల ప్రాజెక్ట్ ను నిర్మిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. అయితే దీనికి తెలంగాణ సర్కార్ నో చెప్పడంతో వివాదం రాజుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ-ఆంధప్రదేశ్ రాష్ట్రాల మధ్య వివాదం నడుస్తూనే ఉంది.. అయితే, స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం చంద్రబాబు నాయుడు.. బనకచర్లతో ఎవరికీ నష్టం జరగదు.. గోదావరి వృథా జలాలతో రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం.. బనకచర్ల ద్వారా గోదావరి వృథా జలాలు రాయలసీమకు మళ్లించాలని నిర్ణయించాం అన్నారు.. సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వినియోగిస్తాం.. ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదన్నారు.. సముద్రంలోకి వృథా అవుతున్న నీటిని బనకచర్ల ప్రాజెక్ట్ ద్వారా వినియోగించుకుంటే తెలంగాణకి అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. వరదలు వచ్చినప్పుడు ఎగువ రాష్ట్రాలు నీటిని విడుదల చేస్తే కష్టనష్టాలు భరి స్తున్నాం. దిగువ రాష్ట్రంగా అదే వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంత రాలెందుకు? 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని చెప్పారు. రాయలసీమలో సాగునీరు అందించే ఐకాపై గత ప్రభుత్వ నాటకం ఆడిందని మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే 3,850 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు ప్రాధాన్యం ఇస్తూ 2026 జులై నాటికి నీరు ఇస్తామని తెలిపారు. రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు పోలవరం నుంచి బనకచర్లకు నీరు అందిస్తాం అని ప్రకటన చేశారు. మిగులు జలాలను, వరద నీటిని ఉపయోగించుకుంటామని.. వరదను బరించాలి అయితే వాటిని వాడకూడదు అంటే ఎలా అని ప్రశ్నించారు. 785టిఎంసి నీళ్లు వివిధ రిజర్వాయర్ లలో నిల్వ ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.12,157 కోట్ల నిధులు విడుదల చేసింది. నిధుల విడుదలతో సకాలంలో పనులకు కేంద్రం సహకరించింది. 2028 నాటికి 'జల జీవన్ మిషన్' కింద ప్రతి గడపకు సురక్షిత తాగునీరు అందిస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో 4 వేల కి.మీ సీసీ రోడ్లు, 250 కి.మీ బీటీ- రోడ్లు నిర్మించాం. ఆరోగ్యాంధ్రప్రదేశ్ విధానంతో వైద్య శాఖను తీర్చిదిద్దాం. సీఎం సహాయనిధి నుంచి ఇప్పటి వరకూ రూ.552 కోట్లు- అందించాం. భవన నిర్మాణాలకు అనుమతులు సులభతరం చేశాం. వంద గజాల్లోపు స్థలాల్లో ఎలాంటి బిల్డింగ్ ప్లాన్ లేకుండానే ఇంటి నిర్మాణలకు అవకాశం కల్పించాం అని అన్నారు.

# మహిళలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాం

## ఉచితబస్సు ప్రయాణంపై

### పవన్ కళ్యాణ్

విజయవాడ,ఆగస్ట్15(సమయజ్యోతి):

ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకానికి శ్రీకారం చుట్టిన సందర్భంగా విజయవాడలో ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భద్రత, సామాజిక గౌరవం, స్వేచ్ఛ లభిస్తాయన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 8,450 బస్సులు సిద్ధం చేసినట్టు- చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నామన్నారు. అన్ని రకాల అవరోధాలను అధిగమించి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందన్నారు. బలమైన అకుంఠిత దీక్ష ఉన్న వ్యక్తి సీఎం చంద్రబాబు.. మన రాష్ట్ర ఆడపడుచులకు ప్రత్యేక ధన్యవాదాలు.. కూటమి ప్రభుత్వం నేటి నుంచి మహిళలకు, బాలికలకు, ట్రాన్స్ జెండర్ల కోసం ఈ పథకం అమలు చేస్తోంది.. కనీసం రూ. 2000 కోట్లు- ఏడాదికి ఖర్చు చేసి ఈ పథకం ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 8, 458 బస్సులు ఉచిత ప్రయాణానికి అందుబాటులో ఉంటాయి.. నిర్ణీత ఐడీ చూపించి 5 రకాల బస్సులలో స్త్రీ శక్తి పథకం అమలు చేస్తున్నామని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. ప్రతీ బస్సులోనూ సీసీ కెమెరాలు, బాడీ వార్న్ కెమెరాలు కూడా ఏర్పాటు- చేశామని ఉప ముఖ్యమంత్రి పవన్ అన్నారు. ఉండవల్లి నుంచి వస్తుంటే మహిళలతో మాట్లాడుతుంటే రూ. 1500 నుంచి 2 వేల రూపాయల వరకూ పొదుపు అవుతుందని చెపుతున్నారు.. పథకాలు ముందుకు తీసుకెళ్ళడానికి మాపై ప్రజలు పెట్టిన భరోసా కారణం.. ఆ భరోసానే ఇవాళ ఉచిత బస్సు ప్రయాణం తెచ్చింది.. వైజాగ్ స్టీల్ ప్లాంట్, అమరావతికి నిధులు రావడానికి మార్గ నిర్దేశకత్వర చేసిన మోడీ, చంద్రబాబుకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని డిప్యూటీ- సీఎం పవన్ పేర్కొన్నారు.

# సూపర్ సిక్స్ ..సూపర్ హిట్

### హామీలన్నీ అమలు చేస్తున్నాం

### అడబిడ్డల గౌరవం పెంచేలా చర్యలు

### ఉచిత బస్సుతో మహిళలు ఎక్కడైనా ప్రయాణించే వీలు

### స్త్రీశక్తి పథకానికి జెండా ఊపిన సిఎం చంద్రబాబు

విజయవాడ,ఆగస్ట్15(సమయజ్యోతి):

'సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా ఏపీలో కూటమి ప్రభుత్వం మరో కీలక హామీని నెరవేర్చింది. విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్ద ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో 'స్త్రీశక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. విజయవాడలో స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణాన్ని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించే ముందు మాట్లాడారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్రమే తమ లక్ష్యమన్నారు. ఆడబిడ్డల గౌరవం పెంచేందుకు ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. ఆడబిడ్డలకు మంచి చేశామనే తృప్తి కలుగుతోందన్నారు. రాష్ట్రమంతా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు. ఈ పథకం ద్వారా 2.64 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజల ఆశీర్వాదం ఉన్నంత కాలం దూసుకెళ్తామన్నారు. ఈరోజు గర్వంగా చెబుతున్నా సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. వైకాపా పాలనలో ప్రజలు ఐదేళ్ల పాటు- నవ్వడమే మరిచిపోయారు. ఇంటా, బయట ప్రజలకు ఆనందం లేకుండా పోయింది. ఆడ బిడ్డలకు మహర్దశ వచ్చే వరకు అండగా ఉంటాం అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం రోజు స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టాం. మహిళలకు మేలు చేస్తున్నామన్న తృప్తి కలుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించాం. మహిళా సాధికారిత కోసమే డ్వాక్రా, మెప్మా సంఘాలు ఏర్పాటు- చేశాం. ఆర్టీసీ కండక్టర్లుగా తొలుత మహిళలను తీసుకున్నది మేమే. మహిళలు త్వరలో ఆర్టీసీ డ్రైవర్లుగా కూడా రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఉచిత బస్సు వల్ల 2.62 కోట్ల మంది మహిళలకు లబ్ధి కలుగుతుంది. రాష్ట్రంలో 64 లక్షల మందికి పింఛను ఇస్తున్నాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' ఇస్తున్నాం. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. మనసుంటే మార్గం ఉంటుందని నిరూపించామని సీఎం చంద్రబాబు అన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, ఆలయ దర్శనం.. ఇలా ఏ పనిమీద అయినా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఇకపై ఉచితంగా ప్రయాణించవచ్చు. ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించే స్త్రీశక్తి పథకం ఇవాల్టి నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. స్త్రీశక్తి పథకం..పేద, దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి కుటు-ంబాలకు ఆర్థికంగా మేలు చేయనుంది. నిత్యం ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం బస్సుల్లో రాకపోకలు జరిపే మహిళలకు ఇకపై ఛార్జీల భారం ఉండదు. ఇంటర్మీడియట్ నుంచి ఉన్నత విద్య వరకు చదువుకునే విద్యార్థినులు బస్ పాస్‌లు కొనాల్సిన అవసరం లేకుండానే బస్సుల్లో రాకపోకలు సాగించవచ్చు. మహిళా రైతులు, వ్యాపారులు, కూలీ చేసుకునేవారు.. తమ గ్రామాల నుంచి దగ్గరలోని పట్టణాలకు ఉచితంగా ప్రయాణించడం ద్వారా ఛార్జీల రూపంలో ఖర్చు మిగులుతుంది. తిరుపతి, అన్నవరం, శ్రీశైలం, సింహాచలం, ద్వారకాతిరుమల, శ్రీకాళహస్తి. విజయవాడ కనకదుర్గమ్మ వంటి ప్రధాన ఆలయాలకు వెళ్లాలనుకున్నా బస్‌ఛార్జీల భారం కారణంగా వెళ్లలేనివారే అధికం. ఇకపై ఇటు-వంటి కుటు-ంబాల్లో మహిళలకు బస్‌ఛార్జీల భారం లేకపోవడంతో.. తక్కువ ఖర్చుతో ఆలయాలకు వెళ్లివచ్చేందుకు అవకాశం ఏర్పడుతోంది. మొత్తంగా స్త్రీశక్తి పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి నెలకు సగటున రూ.4 వేల వరకు ఆర్థికంగా మేలు కలుగుతుందని అంచనా. ఐదు రకాల బస్సుల్లో శుక్రవారం సాయంత్రం నుంచి స్త్రీశక్తి పథకం అమల్లోకి వస్తుంది. అప్పటి నుంచి మహిళలకు జీరో ఫేర్ టికెట్లు- జారీచేస్తారు. మహిళలకు ఇచ్చే టికెట్లపై స్త్రీశక్తి పథకం అని ఉంటుంది. ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణిస్తున్నారు.. ప్రయాణ ఛార్జీ ఎంతో ఉంటుంది. ఆ సొమ్మును ప్రభుత్వం రాయితీగా ఇస్తుందని.. ప్రయాణికురాలు చెల్లించాల్సింది సున్నా అని ఉంటుంది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ- ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం చేయవచ్చు. కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



# రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యం

### ఎపికి పెట్టుబడుల వెల్లువ

### గుడ్ గవర్నెన్స్‌తో పట్టాలపైకెక్కిస్తున్నాం

### గత ప్రభుత్వం ఎపి బ్రాండ్‌ను నాశనం చేసింది

### పదిలక్షల కోట్ల అప్పులతో ఎపిని దివాళా తీయించింది

### రూ.10 వేల కోట్లతో తల్లికి వందనం' తీసుకొచ్చాం.

### 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు- అందించాం

### 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్


### గిరిజన గూడాలకు వేయికోట్లతో రోడ్ల అభివృద్ది

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సిఎం చంద్రబాబు

విజయవాడ,ఆగస్ట్15(సమయజ్యోతి):

గత వైకాపా ప్రభుత్వం ఏపీ బ్రాండ్‌ను నాశనం చేసింది. వ్యవస్థను నిర్వీర్యం చేసింది. దీంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయింది. రూ.10 లక్షల కోట్ల అప్పులు, బకాయిలతో ఆర్థిక విధ్వంసం చేశారు. ఆ ఐదేళ్లు ఎక్కడా అభివృద్ధి జరగలేదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేదు. తవ్వినకొద్దీ గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు, అక్రమాలు, అవకతవకలు వెలుగు చూస్తున్నాయి. పోలవరం నిలిచిపోయింది. అవరావతి ఆగిపోయింది. పెట్టుబడులు తరలిపోయాయని అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయజెండాను ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వకీరించారు. అనంతరం మాట్లాడుతూ... 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌కు మొదటి ముఖ్యమంత్రిగా ప్రజలు తనకు అవకాశం కల్పించారని చంద్రబాబు తెలిపారు. అనుభవం, ప్రజల సహకారంతో కష్టపడి దేశంలో టాప్ 3 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని నిలిపామన్నారు. 019లో వచ్చిన ప్రభుత్వం 5 సంవత్సరాల పాటు- రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. 2024 ఎన్నికల్లో ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలవాలి అనే ఎన్డీయే నినాదాన్ని ప్రజలు నమ్మి చరిత్రాత్మక తీర్పునిచ్చారు. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు. 94 శాతం ÷-స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో కూటమిని దీవించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో పాలన ప్రారంభించాం. మేం అధికారాన్ని చేపట్టిన ఏడాదిలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా, భవిష్యత్తుకు బాటలు వేసేలా పని చేశాం. తొలి సంతకం నుంచి సుపరిపాలన వైపు అడుగు వేశాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ప్రజల మద్దతు, మా సంకల్పం, దేవుడి దయతో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం చేస్తున్నాం. నేను ఈరోజు సవినయంగా, సగర్వంగా చెబుతున్నా కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేదు.. అభివృద్ధికి అడ్డు లేదు.. సుపరిపాలనకు పోటీలేదు. ఇది రికార్డు.. ఇదే ఆల్-టైమ్ రికార్డు అని మరోసారి చెబుతున్నా. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం అని అన్నారు. పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించాం. ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేసి సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థం ఇచ్చాం. పేదింటి తల్లులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు 'తల్లికి వందనం' తీసుకొచ్చాం. రూ.10 వేల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నాం. అన్నదాత సుఖీభవ పథకం కింద మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశాం. దీని ద్వారా 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు- అందించాం. దీపం పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటివరకు 2 కోట్ల రాయితీ సిలిండర్లు ఇచ్చాం. ఆడబిడ్డలకు 'స్త్రీశక్తి' పేరుతో ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రవేశపెడుతున్నాం. మెగా డీఎస్సీ నియామకాలను ఈ నెలాఖరుకు పూర్తిచేస్తాం. ప్రజలకు నాడు కునుకు లేకుండా చేసిన ల్యాండ్ - టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీ-న్లు తిరిగి తెరిచాం. 204 అన్న క్యాంటీ-న్లలో 5.16 కోట్ల మందికి రూ.5కే కడుపు నింపుతున్నాం. ఆలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచాం. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్‌లు కేటాయించాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఈ పథకం ద్వారా 1,29,178 మందికి రూ.259 కోట్లు- అందించాం. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్‌కు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చాం.అడవితల్లి బాటలో' ద్వారా రూ.1,000 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టాం. మారుమూల గిరిజన ప్రాంతాలను ప్రధాన రహదారులతో అనుసంధానిస్తున్నాం. ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్లకు రూ.5 వేల చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నాం. సోషల్ మీడియాలో మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తున్నాం. రాయలసీమను సస్యశ్యామలం చేయాలని నిర్ణయించాం. గోదావరి వృథా జలాలను పోలవరం నుంచి బనకచర్లకు మళ్లించాలి. సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వినియోగిస్తాం. బనకచర్లతో ఏ రాష్ట్ర నీటి ప్రయోజనాలకూ నష్టం వాటిల్లదు. దీనికి ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదు. ప్రకాశం జిల్లాను కరవు నుంచి బయటపడేసే వెలుగొండకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. వచ్చే ఏడాది జులై నాటికి సాగునీరు ఇచ్చేలా ప్రాజెక్టు పనులు చేస్తున్నాం అన్నారు. పారిశ్రామికవేత్తలకు నమ్మకాన్ని కలిగించాం. రాష్ట్రానికి మళ్లీ పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తున్నాం. ఇప్పటివరకు 9 స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశాలు నిర్వహించాం. 113 ప్రాజెక్టులకు సంబంధించి రూ.5.94 లక్షల కోట్ల పెట్టు-బడులను ఆమోదించాం. వీటి ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయి. గూగుల్, టీ-సీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టు-బడులకు ముందు కొచ్చాయి. ఉచిత ఇసుక విధానం అమలు చేస్తూ భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాం. ఇప్పటివరకు 1.5 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందించాం. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టు-కుని మద్యం పాలసీ రూపొందించాం. నాణ్యమైన, బ్రాండెడ్ మద్యం విక్రయాలు జరిగేలా చూస్తున్నాం. ప్రజా పాలనలో సాంకేతికతను విస్తృతం చేశాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 పౌర సేవలు అందిస్తున్నాం. ప్రధాని మోదీ నాయకత్వంలో త్వరలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తాం. మనది డెడ్ ఎకానమీ కాదు.. గుడ్ ఎకానమీ' అని చంద్రబాబు తెలిపారు. ఇక, 2024లో ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పునిచ్చారు.. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు... సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం.. 5 సంతకాలతో ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజునే ప్రజా సేవలో ఉన్నాం.. సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థాన్ని ఇచ్చాం అన్నారు సీఎం చంద్రబాబు.. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను గత ప్రభుత్వం 24 శాతానికి తగ్గిస్తే మేం తిరిగి 34 శాతానికి పెంచడానికి కృషి చేస్తున్నాం. బీసీల గృహ నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు, బీసీల ఇళ్లపై 3 కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు-కు రూ.98,000 సబ్సిడీ ఇస్తున్నాం. దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచాం. దేవాలయ ట్రస్ట్ బోర్డుల్లో





చోటు- కల్పించాం. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. మేనిఫెస్టోలో చెప్పినట్లు- కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్లు కేటాయించాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని ఇస్తున్నాం.. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా 1,29,178 మందికి 259 కోట్లు- అందించాం.. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్ కి నెలకు 200 యూనిట్లు-, పవర్లూమ్స్ 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. చేనేత ఉత్పత్తులకు జీఎస్టీ 5 శాతం రీయింబర్స్మెంట్ ఇస్తున్నాం. నేతన్న భరోసా కింద చేనేత కుటు-ంబానికి ఏడాదికి రూ.25 వేలు సాయంగా ఇస్తాం. వడ్డెరలకు మైనింగ్ లీజుల్లో 10 శాతం కేటాయిస్తాం. కురబలకు, యాదవులకు సబ్సిడీలో గొర్రెలు, మేకలు, పశువులు అందించి ఉపాధి కల్పిస్తాం.



## ధోనీపై కోపంతో ముందే రిటైర్మెంట్ ప్రకటించాలనుకున్నా

### డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ కీలక వ్యాఖ్యలు

విధ్వంసకర బ్యాట్స్‌మన్‌గా వీరేంద్ర సెహ్వాగ్ ఫేమస్. అతనికి బౌలింగ్ చేయాలంటనే మ్యాచ్ ముందు మంచి బౌలర్లు వణికిపోయేవారు. ఎందుకంటే అతను తన వికెట్‌ను సైతం పట్టించుకోకుండా మొదటి బంతి నుంచే భారీ షాట్లు కొట్టడానికి ప్రయత్నించేవాడు. అయితే చాలా సంవత్సరాల తర్వాత భారత డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ఓ ఆసక్తికర విషయాన్ని షేర్ చేసుకున్నాడు. గతంలో ఎంఎస్ ధోని తనను జట్టు నుండి తీసేసినప్పుడు రిటైర్మెంట్ తీసుకోవాలనుకున్నానని షాకింగ్ విషయాన్ని వెల్లడించాడు. సచిన్ టెండూల్కర్ సలహాతో తాను ఎలా కం బ్యాక్ చేశాడో మాజీ బ్యాటర్ వివరించాడు. యాంకర్ పద్మజిత్ తో సెహ్వాగ్ యూట్యూబ్ ఛానెల్ లో మాట్లాడుతూ.. “2007-08లో ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్ తొలి 3 మ్యాచ్‌ల తర్వాత, ఎంఎస్ ధోని నన్ను జట్టు నుండి తప్పించాడు. ఆ తర్వాత కొంతకాలం నాకు భారత జట్టులో స్థానం దొరకలేదు. అప్పుడు నేను ప్లేయింగ్ 11 లోకి రాకపోతే, వన్డే క్రికెట్ ఆడకూడదని నిర్ణయం తీసుకున్నాను’ అని తెలిపాడు. ఆ తర్వాత సచిన్ దగ్గరకు వెళ్ళానని వీరేంద్ర సెహ్వాగ్ చెప్పాడు. “నేను సచిన్ టెండూల్కర్ దగ్గరకు వెళ్లి వన్డేల నుండి రిటైర్మెంట్ తీసుకోవాలని భావిస్తున్నట్లు చెప్పాను. సచిన్ తాను సైతం 1999 నుండి 2000 వరకు అలాంటి ఇబ్బంది పడ్డానని, రిటైర్మెంట్ తీసుకోవాలనుకున్నానని చెప్పారు. కానీ ఆ కష్టకాలం గడిచిపోయింది. భావోద్వేగంతో ఎలాంటి పెద్ద నిర్ణయాలు తీసుకోకూడదు. 1 లేదా 2 సిరీస్ ల సమయం తీసుకో.. మళ్లీ మంచి రోజులు వస్తాయి. ఆ తర్వాత ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సచిన్ నాకు చెప్పారు.” అని సెహ్వాగ్ ఆసక్తికర విషయం తెలిపాడు.వీరేంద్ర సెహ్వాగ్ 1999 నుండి 2013 వరకు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 2007 టీ20 వరల్డ్ కప్, 2011 వన్డే ప్రపంచ కప్ నెగ్గిన భారత జట్టులో సభ్యుడు సెహ్వాగ్. 2002 %×జజ% ఛాంపియన్స్ ట్రోఫీని పంచుకున్న టీంలోనూ సభ్యుడు. విధ్వంసకర భారత బ్యాటర్‌గానే కాదు, ప్రపంచంలోనే బెస్ట్ డ్యాషింగ్ బ్యాటర్‌గా పేరు గాంచాడు. తన ప్రదర్శనకు 2008లో విజ్డెన్ లీడింగ్ క్రికెటర్ ఇన్ ది వరల్డ్‌గా నిలిచిన సెహ్వాగ్.. మరుసటి ఏడాది అవార్డు నిలుపుకున్న తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. %×జజ% క్రికెట్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో సైతం చేరాడు. 20 అక్టోబర్ 2015న అన్ని రకాల అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయ్యాడు సెహ్వాగ్. వన్డేల్లో రెండు డబుల్ సెంచరీలు చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో రెండు ట్రిపుల్ సెంచరీ సాధించిన బ్యాటర్. ప్రపంచంలో వన్డే క్రికెట్లో డబుల్ సెంచరీ, టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ చేసిన ఇద్దరు ఆటగాళ్లలో ఒకడు. సెహ్వాగ్ తరువాత భారత్ నుంచి టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించిన రెండో బ్యాటర్ కరుణ్ నాయర్. సెహ్వాగ్ 104 టెస్టుల్లో.. 180 ఇన్నింగ్స్ ల్లో 49.34 సగటుతో 8,586 పరుగులు సాధించాడు. ఇందులో 23 సెంచరీలు, 32 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 251 వన్డేల్లో 35.05 సగటు, 104.33తో 8,273 పరుగులు చేశాడు. వన్డేల్లో సెహ్వాగ్ 15 సెంచరీలు, 38 హాఫ్ సెంచరీలు చేశాడు. 19 టీ20ల్లో 145.38 స్ట్రైక్ రేట్‌తో 394 పరుగులు చేశాడు.

## 10 ఏళ్ల తర్వాత సాకారం కానున్న సంజు శాంసన్ కల

ఆసియా కప్ 2025 సమరం మొదలవడానికి రంగం సిద్ధమవుతోంది. ముఖ్యంగా ఆసియా కప్ లో అభిమానులు ఎంతగానో ఎదురుచూసే భారత్-పాకిస్తాన్ మ్యాచ్ కోసం క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఈసారి సెప్టెంబర్ 14న దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఈ పోరులో భారత జట్టులో కీలక పాత్ర పోషించబోతున్న ఒక ఆటగాడి పేరు ఇప్పుడు అందరినీ ఆకర్షిస్తోంది. దాదాపు పదేళ్ల క్రితం టీ20ల్లో అడుగుపెట్టిన ఆ భారత స్టార్ ఇప్పుడు తన కెరీర్‌లో తొలిసారిగా పాకిస్తాన్‌తో తలపడనున్నాడని వార్తలు వస్తున్నాయి. అతనే కేరళ వికెట్ కీపర్ బ్యాటర్ సంజు సామ్సన్.సామ్సన్ 2015లో జింబాబ్వేపై తన టీ20 అంతర్జాతీయ కెరీర్‌ను ప్రారంభించాడు. అయితే, మొదటి కొన్ని సంవత్సరాలు అతనికి సరైన అవకాశాలు దొరకలేదు. కానీ, గత రెండు, మూడేళ్లుగా సామ్సన్ తన అద్భుతమైన ఫామ్‌తో జట్టులో స్థానం సంపాదించుకున్నాడు. ముఖ్యంగా ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా తన బ్యాటింగ్‌తో, వికెట్ కీపింగ్‌తో సత్తా చాటాడు. ఇప్పుడు ఆసియా కప్ 2025లో అతడు ఓపెనర్‌గా బరిలోకి దిగవచ్చని తెలుస్తోంది. ఈ మెగా టోర్నీలో పాకిస్తాన్‌తో అతడి తొలి మ్యాచ్ జరగబోతుండటం విశేషం. ఈ ఆసియా కప్‌లో టీమ్ ఇండియా ఓపెనింగ్ ద్వయంపై ఆసక్తికరమైన ఊహాగానాలు వినిపిస్తున్నాయి. సన్ రైజర్స్ హైదరాబాద్ తరఫున ఐపీఎల్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన యువ బ్యాటర్ అభిషేక్ శర్మతో కలిసి సామ్సన్ ఇన్నింగ్స్ ప్రారంభించవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. ఈ నిర్ణయం కనుక ఖరారైతే, ఈ యువ ఓపెనింగ్ జోడీ పాకిస్తాన్ బౌలర్లకు పెద్ద సవాల్ విసిరే అవకాశం ఉంది. సామ్సన్ ఇప్పటివరకు 42 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 861 పరుగులు చేశాడు, ఇందులో మూడు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని స్ట్రైక్ రేట్ 152.38. ఒక ఓపెనర్‌గా, వికెట్ కీపర్‌గా ఒత్తిడిలో ఎలా రాణిస్తాడనేది అభిమానులందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఆసియా కప్ చరిత్రలో భారత్ అత్యంత ఆధిపత్యం ప్రదర్శించిన జట్టుగా నిలిచింది. 1984లో తొలిసారి ఈ టోర్నీని గెలుచుకున్న భారత్, ఇప్పటివరకు అత్యధికంగా 7 సార్లు (1984, 1988, 1990%-%91, 1995, 2010, 2016, 2018) టైటిల్ సాధించింది. 2016లో టీ20 ఫార్మాట్‌లో జరిగిన ఏకైక ఆసియా కప్‌ను కూడా భారతే గెలుచుకుంది. ఈ టోర్నీలో శ్రీలంక, పాకిస్తాన్ వంటి బలమైన ప్రత్యర్థులపై భారత దిగ్గజాలు ఎన్నో మరపురాని ప్రదర్శనలు ఇచ్చారు. ఇప్పుడు సామ్సన్ కూడా అదే జాబితాలో చేరి తన ప్రతిభను నిరూపించుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు.



## పరుగుల వర్షం కురిపిస్తున్న మొహమ్మద్ తహా

31 ఏళ్ల భారత బ్యాట్స్‌మన్ మహారాజా ట్రోఫీలో పరుగుల వర్షం కురిపిస్తున్నాడు. హుబ్లి టైగర్స్ తరఫున ఓపెనర్‌గా ఆడే ఈ తుఫాన్ బ్యాటర్ మొదటి రెండు మ్యాచ్‌లలో బౌలర్లను చిత్తు చేసి సెంచరీలు చేశాడు. ఈ కర్ణాటక బ్యాట్స్‌మన్ పేరు మొహమ్మద్ తహా, మహారాజా ట్రోఫీలో తన బ్యాట్‌తో నిప్పులు చెరుగుతున్నాడు. ఆ జట్టు ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. మొహమ్మద్ తహా రెండింటిలోనూ సెంచరీలు చేయడం గమనార్హం. హుబ్లీ టైగర్స్ ఓపెనర్ మహ్మద్ తాహా బ్యాట్ ఆగడం లేదు. ఈ తుఫాను బ్యాటర్ జట్టు తొలి మ్యాచ్‌లో 101 పరుగులు సాధించాడు. శివమొగ్గ లయన్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో, తాహా 53 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లతో 101 పరుగులు చేశాడు. అతను 190 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. బెంగళూరు బ్లాస్టర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పరుగులను ఛేదించే క్రమంలో తాహా మళ్ళీ 101 పరుగులు చేసినప్పుడు కూడా అదే డెడ్లీ స్టైల్ కనిపించాడు. ఈసారి అతను 54 బంతుల్లో 9 ఫోర్లు, 7 సిక్సర్లతో 187 స్ట్రైక్ రేట్‌తో ఈ పరుగులు చేశాడు. హుబ్లీ టైగర్స్ రెండు మ్యాచ్‌లను గెలిచింది.మొహమ్మద్ తాహా రెండు మ్యాచ్‌ల్లో 13 సిక్సర్లు, 19 ఫోర్లతో 202 పరుగులు చేశాడు. 100 కంటే ఎక్కువ సగటు, దాదాపు 190 స్ట్రైక్ రేట్‌తో స్కోరింగ్ చేస్తున్న అతను ప్రస్తుతం మహారాజా ట్రోఫీ %ఖుజూ ౧%20 లీగ్ 2025లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా మారాడు. ఆసక్తికరంగా, ఇప్పటివరకు మరే ఇతర బ్యాట్స్‌మన్ కూడా 100 పరుగులు కూడా పూర్తి చేయలేకపోయాడు. రెండవ స్థానంలో రెండు మ్యాచ్‌ల్లో 90 పరుగులు చేసిన రోహన్ పాటిల్ ఉన్నాడు.దేవదత్ పడిక్కల్ నాయకత్వంలోని హుబ్లి టైగర్స్ జట్టు ఆధిపత్యం చెక్కుచెదరకుండా ఉంది. ఆ జట్టు ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లు ఆడి రెండింటిలోనూ విజయం సాధించింది. మొదటి మ్యాచ్‌లో పరుగులను కాపాడుకుంటూ 29 పరుగుల తేడాతో గెలిచింది. రెండవ మ్యాచ్‌లో పరుగులను ఛేదిస్తూ రెండు వికెట్ల తేడాతో గెలిచింది. పాయింట్ల పట్టికలో 4 పాయింట్లతో జట్టు రెండవ స్థానంలో ఉంది. మూడు మ్యాచ్‌ల్లో 5 పాయింట్లతో మంగళూరు డ్రాగన్స్ జట్టు అగ్రస్థానంలో ఉంది. హుబ్లి టైగర్స్ తదుపరి మ్యాచ్ మంగళూరు డ్రాగన్స్‌తో జరుగుతుంది. ఈ మ్యాచ్ ఆగస్టు 15న జరుగుతుంది. ఈ మ్యాచ్ గెలవడం ద్వారా, హుబ్లి జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచే అవకాశం ఉంది.2016లో సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో కర్ణాటక తరఫున సర్వీసెస్‌తో జరిగిన మ్యాచ్‌లో మొహమ్మద్ తాహా అరంగేట్రం చేశాడు. కానీ, కేవలం రెండు పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. చివరిసారిగా 2017లో తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లో కర్ణాటక తరఫున ఆడాడు. ఇప్పటివరకు మొత్తం 22 టీ20 మ్యాచ్‌లు ఆడిన ఈ డాషింగ్ బ్యాట్స్‌మన్ 24.60 సగటుతో 369 పరుగులు చేశాడు. అతని అత్యుత్తమ స్కోరు 47 పరుగులు నాటౌట్‌గా ఉంది. ఫస్ట్ క్లాస్‌లో, అతను 15 మ్యాచ్‌ల్లో 31.64 సగటుతో 791 పరుగులు చేశాడు. అతని పేరు మీద రెండు సెంచరీలు, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఫస్ట్ క్లాస్‌లో తహా అత్యుత్తమ స్కోరు 226 పరుగులు. 13 లిస్ట్ ఎ మ్యాచ్‌ల్లో, అతను 26.66 సగటుతో 240 పరుగులు చేశాడు. అతని అత్యుత్తమ స్కోరు 47 పరుగులు.



## రోహిత్ శర్మ ఆట పట్ల తాను చేసిన వ్యాఖ్యలు సరైనవే

### టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్

ఐపీఎల్ 2025 సీజన్ కామెంట్రీ ప్యానెల్ నుంచి టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్‌ను బీసీసీఐ తొలగించింది. ఆటగాళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారనే ఫిర్యాదు నేపథ్యంలో బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను తక్కువ చేసేలా ఇర్ఫాన్ పఠాన్ మాట్లాడాడు. రోహిత్ సగటు 6 పరుగులు మాత్రమేనని, తుది జట్టులో చోటుకు అతను అనర్హుడు అంటూ ఇర్ఫాన్ పఠాన్ కామెంట్ చేశాడు.ఈ వ్యాఖ్యలపై రోహిత్ శర్మ ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీసీఐకి ఫిర్యాదు చేయడంతోనే అతన్ని కామెంట్రీ ప్యానెల్ నుంచి తొలగించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. తాజాగా ఈ వ్యవహారంపై ఇర్ఫాన్ పఠాన్ స్పందించాడు. రోహిత్ శర్మపై చేసిన వ్యాఖ్యలను సమర్థించుకున్నాడు. రోహిత్ శర్మ ఆట పట్ల తాను చేసిన వ్యాఖ్యలు సరైనవేనని తెలిపాడు. బాగా ఆడలేనప్పుడు విమర్శలు గుప్పించడమే కామెంటేటర్ బాధ్యత అని చెప్పాడు.’నా అభిప్రాయం ప్రకారం కళ్లకు కనిపించిన విషయాలు చెప్పడమే వ్యాఖ్యాతల పని. ఏం జరుగుతుంది? ఎందుకు? ఎలా జరుగుతుంది? ఏం జరగవచ్చు? ఎలా జరగవచ్చు? అనే విషయాలు ప్రేక్షకులకు చెప్పడం కామెంటేటర్స్ పని. ఒక ఆటగాడు బాగా ఆడితే.. అతన్ని ప్రశంసించాలి.

## పాండ్యకు నిరాశ తప్పదా?



టీమ్‌ఇండియాకు వైట్ బాల్ ఫార్మాట్ కెప్టెన్?గా రోహిత్?కు వారసుడిగా హార్దిక్ పాండ్య సరైన ఎంపిక అని గతంలో చర్చ జరిగింది. బ్యాట్, బంతితో అదరగొట్టగల సామర్థ్యం ఉన్న హార్దిక్ తదుపరి పరిమిత ఓవర్ల కెప్టెన్?గా బాధ్యతలు స్వీకరించడం ఖాయం అనిపించింది. కానీ మారిన పరిస్థితులు హార్దిక్ కెప్టెన్ ఆశలను సన్నగిల్లేలా చేస్తున్నాయి. ఇప్పుడు రేసులో టీమ్ ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్ మన్ గిల్ వచ్చేశాడు. పరిమిత ఓవర్లలో భారత జట్టుకు నాయకత్వం వహించేందుకు ముందంజలో ఉన్నాడు. సెప్టెంబర్ 9- 28 వరకు యూఏఈ వేదికగా జరగనున్న ఆసియా కప్ నకు జట్టును ప్రకటించేందుకు టీమ్ ఇండియా సిద్ధమవుతోంది. ఈ క్రమంలో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఆగస్టు 19 లేదా 20వ తేదీల్లో జట్టును ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్పోర్ట్స్ సైన్స్ బృందం పంపే ఆటగాళ్ల వైద్య నివేదికల ఆధారంగా జట్టును ఎంపిక చేయనున్నారు. ఇటీవలే హెర్నియా సర్జరీ చేయించుకున్న భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫిట్ నెస్?పై అప్పుడే అనుమానాలు వీడనున్నాయి. ప్రస్తుతమైతే అతడు బెంగళూరులో నెట్స్‌లో ముమ్మరంగా ప్రాక్టీసు చేస్తున్నాడు. ఒకవేళ సూర్య కుమార్ దూరమైతే ఆసియా కప్ నకు ఎవరు కెప్టెన్సీ వహిస్తారనే ఆసక్తి నెలకొంది. పాండ్యకు పగ్గాలు అప్పగిస్తారా? గిల్ వైపునకు మొగ్గు చూపుతారా? అనే ఉత్కంఠ నెలకొంది.గతేడాది శ్రీలంక పర్యటనలో సూర్యకుమార్ టీ20 కెప్టెన్సీ పగ్గాలు చేపట్టాడు. అప్పుడు గిల్ వైస్ కెప్టెన్. ఇటీవల ఇంగ్లాండ్ తో జరిగిన సిరీస్ లో అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్?గా వ్యవహరించాడు. హార్దిక్ పాండ్య ట్రాక్ రికార్డ్ బాగున్నప్పటికీ అతడికి కెప్టెన్సీ పదవి ఇటీవల సిరీస్?లలో దక్కలేదు. సూర్యకుమార్ యాదవ్ పొట్టి ఫార్మాట్లో టీమ్ ఇండియాను నడిపించాడు. రోహిత్ టీ20లకు గుడ్ బై చెప్పిన తర్వాత సూర్య ఆధ్వర్యంలోనే భారత జట్టు ఎక్కువ మ్యాచ్?లను ఆడింది.పాండ్య టీ20ల్లో టీమ్ ఇండియాకు సక్సెస్ ఫుల్?గా నాయకత్వం వహించాడు. ఐపీఎల్ లోనూ బలమైన ముద్ర వేశాడు. 2022లో గుజరాత్ టైటాన్స్‌ను ఆ జట్టు తొలి సీజన్ లో టైటిల్?ను అందించాడు. 2023లో ఫైనల్?కు చేర్చాడు. గతేడాది టీ20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్?కు గుడ్ బై చెప్పాడు. దీంతో టీ20 ఫార్మాట్?కు కెప్టెన్?గా హార్దిక్ పాండ్యనే బెస్ట్ ఆప్షన్ అని అందరూ భావించారు. అయితే, సెలెక్టర్లు పాండ్యా ఫిట్ నెస్‌పై సందేహాలను వ్యక్తం చేశారు. సూర్యకుమార్ యాదవ్ వైపునకు మొగ్గు చూపి టీ20 పగ్గాలు అప్పజెప్పారు.కెప్టెన్?గా సూర్య బాగానే జట్టును నడిపించాడు. సంజు శాంసన్ వంటి ప్లేయర్ల ప్రతిభను బయటకు తీసుకురావడంతో సూర్యకు ప్రశంసలు దక్కాయి. అయితే పాండ్యకు వైస్ కెప్టెన్?గా అవకాశం దక్కలేదు. గిల్, అక్షర్ ఇప్పటివరకు టీ20 ఫార్మాట్?లో వైస్ కెప్టెన్లుగా వ్యవహరించారు. టీమ్ ఇండియా హెడ్ కోచ్?గా రాహుల్ ద్రవిడ్ స్థానంలో గౌతమ్ గంభీర్ వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది. సూర్యను కెప్టెన్?గా నియమించారు. గిల్?ను వైస్ కెప్టెన్?గా పదోన్నతి కల్పించారు. గంభీర్ రాక పాండ్య అవకాశాలను మరింత తగ్గించిందనే వాదనలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం టీ20ల్లో పాండ్య ప్రదర్శన కూడా అంతంతమాత్రంగానే ఉంది. 2024 ప్రపంచ కప్ ఫైనల్ లో రాణించాడు. కెప్టెన్?గా టీమ్?ఇండియాకు 10 విజయాలు అందించాడు.టీమ్?ఇండియా యంగ్ బ్యాటర్ శు భ్?మన్ గిల్ అదరగొడుతున్నాడు. ఇటీవల ఇంగ్లాండ్?తో జరిగిన టెస్టు సిరీస్?లో రాణించాడు. సిరీస్ చేజారిపోకుండా సమం అయ్యేలా చూశాడు. అలాగే అదే సిరీస్?లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్?గా నిలిచాడు. గతేడాది శ్రీలంకతో జరిగిన టీ20 సిరీస్?కు వైస్ కెప్టెన్?గా ఉన్నాడు. ఇటీవలే జింబాబ్వేలో జరిగిన టీ20 సిరీస్?కు కెప్టెన్?గా వ్యవహరించాడు. 4-1తేడాతో భారత్ సిరీస్?ను గెలవడంలో కీలక పాత్ర పోషించాడు.అయితే గిల్?పై మాజీ సెలెక్టర్ దేవాంగ్ గాంధీ ప్రశంసలు కురిపించాడు. టీమ్‌ఇండియాకు గిల్ అన్ని ఫార్మాట్ల కెప్టెన్?గా ఉండాలని అభిప్రాయపడ్డాడు. గిల్ 2017లో విరాట్?కు ఉన్నటువంటి దూరదృష్టి ఉందని చెప్పాడు. గిల్‌ను టెస్ట్ కెప్టెన్‌గా నియమించడం ద్వారా అజిత్ అగార్కర్ గొప్ప దూరదృష్టిని చూపించాడని కొనియాడాడు. “టీ20ల్లో గిల్ నాయకత్వ పాత్ర పోషించాలి. సూర్య తర్వాత ఎవరు బాధ్యతలు స్వీకరిస్తారనే దానిపై స్పష్టమైన సందేశం ఉండాలి. 2000 నుంచి టీమ్ ఇండియా అన్ని ఫార్మాట్లకు ఒకే కెప్టెన్ ఉన్న సమయంలో ఐసీసీ ట్రోఫీలను గెలుచుకుంది. గిల్ ఒక బ్యాటర్ గా రాణిస్తున్నాడు. ఐపీఎల్?లో కెప్టెన్?గా బాధ్యతలు చేపట్టాడు” అని గాంధీ తెలిపాడు.టీ20 ఫార్మాట్?లో టీమ్?ఇండియాకు హార్దిక్ చాలా కీలకం. ఆయన అవసరం జట్టుకు చాలా ఉంది. గేమ్?ను పూర్తిగా మార్చేయగల పవర్ హిట్టర్ పాండ్య. కీలక వికెట్లు తీయగల బౌలర్. కెప్టెన్సీ పదవిని పక్కన పెట్టి ప్రస్తుతం పాండ్య తన ప్రదర్శనపై దృష్టి సారించాలి. బ్యాట్, బంతితో రాణించి తన ఫామ్?ను నిరూపించుకోవాలి.



## బిపాసాపై గతంలో చేసిన

# వ్యాఖ్యలు వైరల్

## క్షమాపణలు చెప్పిన మృణాల్ ఠాకూర్

మృణాల్ ఠాకూర్ ఈ మధ్య వరుస కాంట్రవర్సీల్లో ఇరుక్కుంటోంది. మొన్ననే ధనుష్ తో డేటింగ్ అంటూ వార్తల్లోకి ఎక్కింది. అది నిజం కాదంటూ ఎట్టకేలకు క్లారిటీ- ఇచ్చింది. ఇప్పుడు ఆమె పాత వీడియోపై తెగ కాంట్రవర్సీ నడుస్తోంది. దానిపై తాజాగా క్షమాపణలు చెప్పింది. గతంలో బిపాసా బసు మీద చేసిన పాత వీడియో వైరల్ కావడంతో మృణాల్ పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దాంతో ఇన్ స్టాలో పోస్టు పెట్టింది మృణాల్. తాను 19 ఏళ్ల వయసులో అలా మాట్లాడానని.. అప్పుడు తెలివి తక్కువగా మాట్లాడినట్టు- ఒప్పుకుంది. అప్పుడు నాకు పెద్దగా తెలియదు. అసలైన అందం అంటే ఏంటో ఇప్పుడే నాకు తెలుస్తోంది. అది చాలా విలువైంది. మనసుతో చూసే దాంట్లోనే అందం ఉంటుంది. కంటితో కాదు. అప్పుడు తప్పుగా మాట్లాడాను అని నాకు ఇప్పుడు అర్థం అవుతోంది. అది ఇంత పెద్ద ఇష్యూ అవుతుందని అనుకోలేదు అంటూ క్షమాపణలు చెప్పింది మృణాల్. అసలు విషయం ఏంటంటే.. మృణాల్ 19 ఏళ్ల వయసులో ఓ ఇంటర్వ్యూలో బిపాసా బసుపై సె-టైర్లు వేసింది. బిపాసా బసు కంటే తానే అందంగా ఉంటానని చెప్పింది. బిపాసా కండలు తిరిగిన మగవారిలాగా ఉంటు-ందని.. ఆమె కంటే తాను బెటర్ అంటూ చెప్పింది. ఈ వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. బాలీవుడ్ సెలబ్రిటీ-లు మృణాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిపాసా కూడా ఫైర్ అయింది. దెబ్బకు మృణాల్ దిగొచ్చి సారీ చెప్పింది.

# ఓటిటిలోకి వచ్చేస్తున్న సార్ మేడమ్




విజయ్ సేతుపతి, నిత్యా మేనన్ నటించిన తాజా చిత్రం 'తలైవా తలైవి'. దీన్ని తెలుగులో 'సార్ మేడమ్' పేరుతో విడుదల చేశారు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ కథ.. ఇప్పుడు ఓటీటీలో వినోదం పంచేందుకు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వేదికగా ఆగస్టు 22 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్టర్‌ను పంచుకుంది. పాండిరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో యోగిబాబు, రోషిని హరిప్రియన్ తదితరులు నటించారు. కథేంటంటే.. ఆకాశవీరయ్య (విజయ్ సేతుపతి) చేయి తిరిగిన పరోటా మాస్టర్. సొంత ఊళ్లోనే కుటుంబంతో కలిసి హోటల్ నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. వీరయ్య కోసం పక్క ఊళ్లో ఒక సంబంధం చూస్తారు. ఆ అమ్మాయి పేరు రాణి (నిత్యా మేనన్). పెళ్లి చూపుల్లోనే ఆమెపై మనసు పారేసుకుంటాడు. తొలుత వీళ్ల పెళ్లికి ఇరు కుటుంబాలు అంగీకరించినా.. ఆ తర్వాత వాళ్ల కుటుంబ నేపథ్యాల గురించి నిజం తెలిసి ఆ సంబంధం వద్దనుకుంటారు. కానీ, అప్పటికే పీకల్లోతు ప్రేమలో మునిగిపోయిన వీరయ్య, రాణి పెద్ద వాళ్లను కాదని పారిపోయి పెళ్లి చేసుకుంటారు. కొత్తలో వాళ్ల వైవాహిక జీవితం సాఫీగానే సాగినా.. ఆ తర్వాత నుంచి గొడవలు మొదలవుతాయి. అవి ఓ దశ దాటాక చినికి చినికి గాలి వానలా మారి.. ఇరు కుటుంబాల గొడవగా మారుతుంది. దీంతో ఆకాశవీరయ్య - రాణి విడాకులు తీసుకునేందుకు సిద్ధపడతారు. మరి ఆ తర్వాత ఏమైంది? అసలు నాయకానాయికల దాంపత్య జీవితంలో గొడవలకు కారణమేంటి? వారిద్దరూ తిరిగి ఒక్కటయ్యారా అన్నది చిత్ర కథ.



## హరిహర వీరమల్లుకు

# నష్టాల దెబ్బ

### జీఎస్టీ కోసం బయ్యర్ల ఆందోళన

పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన హరిహర వీరమల్లు చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌ను అందుకున్న విషయం తెలిసిందే. రూ.250 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రానికి దాదాపు రూ.100 కోట్ల నష్టం వచ్చినట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పక్కనబెడితే ఈ మూవీ ఇంకా బ్రేక్ ఈవెన్ కాలేకపోయింది అనే విషయం ప్రస్తుతం బయ్యర్లలో ఆందోళన కలిగిస్తుంది. దీంతో ఈ సినిమా బ్రేక్-ఈవెన్ అవ్వకపోతే, జీఎస్టీని ఎవరు భరిస్తారు అనే చర్చ ఇప్పుడు టాలీవుడ్ లో మొదలైంది.విడుదలకు ముందు రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి హరిహర వీరమల్లు దాదాపు రూ. 100 కోట్ల బిజినెస్‌ని జరిపినట్లు- సమాచారం. అయితే ఈ రూ.100 కోట్లకి జీఎస్టీ కింద సుమారు రూ. 18 కోట్లు- చెల్లించాల్సి ఉంటుంది. సినిమా విడుదలై హిట్ అయితే పెద్దగా ఈ విషయాన్ని ఎవరు పట్టించుకోరు. కానీ ఫ్లాప్ అయితే బయ్యర్లతో పాటు- నిర్మాతలలో కూడా ఈ విషయంపై ఆందోళన ఉంటుంది. ఇక ట్రేడ్ వర్గాల ప్రకారం.. సినిమా బ్రేక్-ఈవెన్ అవ్వకపోతే, జీఎస్టీని నిర్మాతే భరించాల్సి ఉంటుంది. దీంతో ఈ విషయంపై బయ్యర్లు నిర్మాతలు కలవడానికి ప్రయత్నిస్తున్నట్లు- తెలుస్తుంది. ఈ సినిమా విడుదలకు ముందు కూడా ఎటు-వంటి బజ్ లేకపోవడంతో పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా చొరవ తీసుకుని ప్రమోషన్స్‌లో పాల్గొనమే కాకుండా ఇచ్చిన రెమ్యూనరేషన్‌లో కొంచెం వెనక్కి ఇచ్చినట్లు- వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయినా కూడా ఈ సినిమా అనుకున్న స్థాయిలో వసూళ్లను రాబట్టలేదు. ఇలాంటి పరిస్థితుల్లో జీఎస్టీ భారం కూడా నిర్మాతపై పడితే అది ఇంకా కష్టంగా మారే అవకాశం ఉన్నట్లు- తెలుస్తుంది. ఇప్పటికే హరిహర వీరమల్లు డిజాస్టర్‌తో సగం కుంగిపోయిన నిర్మాత రత్నం జీఎస్టీ విషయంలో ఎలా స్పందిస్తాడు అనేది ఆసక్తికరంగా మారింది.



# కూలీని డామినేట్ చేస్తున్న వార్ 2

రెండు బిగెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమాలైన వార 2, కూలీ సినిమాలు భారీ అంచనాలు మధ్య థియేటర్స్ లో అడుగుపెట్టాయి. కానీ రెండు ఒక రకమైన టాక్ తెచుకున్నాయి. రెండు సినిమాలలో కథ, కథనాలు ఆశించిన మేర లేవు. కూలీ ప్యూర్ మాస్ యాక్షన్ సినిమాగా తెరకెక్కగా వార్ 2 స్పై యాక్షన్ సినిమాగా తెరకెక్కింది. అయితే ఈ రెండు సినిమాలకు నెగిటివ్ టాక్ అంతగా పనిచేయలేదని చెప్పాలి. ఉదయం ఆటలు నెగిటివ్ టాక్ తెచ్చుకున్నా కూడా ఫస్ట్, సెకండ్ షోలు హౌస్ ఫుల్ బోర్డ్స్ పెట్టాయి రెండు సినిమాలు. తోలి రోజు సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన కూలీ డామినేషన్ చూపించింది. బుక్ మై షో లో గంటకు 34 వేల టికెట్స్ తో దూసుకెళ్ళింది. అలాగే వార్ 2 కు 32 వేలకు పైగా బుకింగ్స్ తో జోరు చూపించింది. అయితే సెకండ్ షోస్ నుండి వార్ 2 లీడ్ తీసుకుంది. నేడు రెండవ రోజు వార్ 2 గంటకు 62.44 వేల టికెట్స్ తో సెన్సేషన్ క్రియేట్ చేసింది. కూలీ 39.47 వేల బుకింగ్స్ తో డే 2 ని సాలిడ్ గా స్టార్ట్ చేసింది. మొదటి రోజు ఎన్టీఆర్ సినిమాను రజిని సినిమా డామినేట్ చేయగా రెండవ రోజు రజనీ సినిమాను ఎన్టీఆర్ సినిమా పూర్తిగా డామినేట్ చేసింది. అయితే మేజర్ కాంట్రిబ్యూషన్ హిందీ లాంగ్వేజ్ నుండి ఉండడం గమనార్హం. నేడు ఇండిపెండ్స్ డే పబ్లిక్ హాలిడే కావడంతో రెండు సినిమాలను చూసేందుకు ఆడియెన్స్ థియేటర్స్ కు క్యూ కడుతున్నారు. రాబోయే రెండు రోజులు కూడా వీకెండ్ కావడం రెండు సినిమాలకు కాస్త అడ్వాంటేజ్.

# వెంకీ, త్రివిక్రమ్ కాంబో

### పూజా కార్యక్రమాలతో ప్రారంభం

'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న నటుడు విక్టరీ వెంకటేశ్ చాలా రోజుల తర్వాత తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ గురించి అప్‌డేట్‌ని ఇచ్చాడు. తన తదుపరి చిత్రం దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో చేయబోతున్నట్లు- ప్రకటించాడు. ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఈ ప్రాజెక్ట్ పూజ కార్యక్రామాలు పూర్తి చేసుకుంది. వెంకటేశ్ సోదరుడు సురేష్ బాబు ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేశాడు. ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించనున్నట్లు-



తెలుస్తోంది. వెంకీ 77 అనే వర్కింగ్ - టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే షూటింగ్‌ను మొదలుపెట్టబోతుండగా ప్రాజెక్ట్‌కి సంబంధించి మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడించనున్నట్లు- చిత్రబృందం తెలిపింది. వెంకటేశ్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు రాశారు. దర్శకుడయ్యాక ఆయన వెంకీతో సినిమా చేస్తారని అందరూ భావించారు. కానీ ఎందుకో ఆ కాంబినేషన్ సెట్ కాలేదు. అయితే.. ఎట్టకేలకు వెంకీ, త్రివిక్రమ్‌ల కాంబినేషన్ సెట్ అవ్వడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.

# రజనీ మాస్ పవర్‌తో రోజు వసూళ్లు అదుర్స్


### సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం కూలీ, రజినీ మాస్ పవర్



తోడవడంతో మొదటి రోజు వసూళ్లు అదరగొట్టింది. మొదటి రోజు కలెక్షన్స్ పరంగా చూస్తే రజనీకాంత్ కూలీ మూవీకి ఇండియాలో రూ. 65 కోట్ల నెట్ కలెక్షన్స్ వచ్చాయి. ఇందులో తమిళ్ నుంచి రూ. 45 కోట్లు, తెలుగు నుంచి రూ. 15 కోట్లు, హిందీలో రూ. 4 కోట్లకు పైగా వచ్చినట్టు- ట్రేడ్ అంచనా వేసింది. అయితే కూలీ మేకర్స్ అయిన సన్ పిచర్స్ రూ. 151 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టినట్టు- అఫీషియల్ గా ప్రకటించింది. ఈ వసూళ్లతో మరో రికార్డు క్రియేట్ చేసాడు రజనీ. ఇప్పటి వరకు తమిళ సినిమా చరిత్రలో మొదటి రోజు హయ్యెస్ట్ గ్రాస్ కలక్షన్స్ రాబట్టిన సినిమాగా కూలీ రికార్డ్ సొంతం చేసుకుంది. రజనీకాంత్ రికార్డ్స్ క్రియేట్ చేయడమే కాదు రికార్డ్స్ బద్దలు కొడతాడు అని తెలుపుతూ పోస్టర్ రిలీజ్ చేసారు.

# కూలీకి మిశ్రమ స్పందన

### లోకేశ్ తదుపరి ప్రాజెక్టులపై తీవ్ర ప్రభావం




రజినీకాంత్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన పాన్ ఇండియా మూవీ కూలీ, భారీ అంచనాల మధ్య ఆగస్టు 14న రిలీజ్ కాగా, ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చింది. క్రిటిక్స్, ఆడియన్స్ అభిప్రాయం ప్రకారం, 'లియో' కంటే కూడా వీక్ మూవీగా 'కూలీ' నిలిచింది. సినిమాకు సంబంధించిన కథ, స్క్రీన్‌ప్లే, ఎమోషనల్ కంటెంట్ లోపించడం వల్ల సినిమాలో లోకేశ్ మార్క్ కనిపించలేదని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. 'కూలీ' చూసిన అనేక మంది అభిమానులు, నెటిజన్లు ఇది నిజంగానే లోకేశ్ కనగరాజే దర్శకత్వం వహించిన సినిమానా? అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వరుస హిట్లతో దూసుకెళ్లిన లోకేశ్‌కు, ఈ సినిమా మొదటి పెద్ద ఫ్లాప్ అయ్యిందని అనలిస్టులు పేర్కొంటున్నారు. కూలీ' విడుదలకు ముందు ప్రభాస్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు లోకేశ్ కనగరాజ్‌తో సినిమా చేయాలనే ఆసక్తి చూపించారు. ప్రభాస్‌తో 'ఖైదీ 2' తర్వాత సినిమా ఉంటుందని జోరుగా ప్రచారం జరిగింది. అలాగే, 'పెద్ది' తర్వాత రామ్ చరణ్ కూడా లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ లో ఓ సినిమా చేయనున్నట్టు- టాక్ వినిపించింది. కానీ 'కూలీ' ఫలితం వెలుగు చూడగానే ఈ ప్రాజెక్టులపై సస్పెన్స్ నెలకొంది. ఫామ్‌లో లేని దర్శకుడితో సినిమాలు చేసి రిస్క్ చేయకూడదనే ఆలోచనతో ఇద్దరూ వెనకడుగు వేసినట్టు ఇండస్ట్రీ టాక్. ఫలితాలతో సంబంధం లేకుండా లోకేశ్ కనగరాజ్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ 'ఖైదీ 2' ను త్వరలో సెట్స్ పైకి తీసుకెళ్లనున్నాడు. కార్తీ హీరోగా రూపొందే ఈ సీక్వెల్‌పై మంచి అంచనాలున్నాయి. కానీ 'కూలీ' ఫలితంతో అది ఎలా రూపుదిద్దుకుంటుందో చూడాలి.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685